# సీమవార్త

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 గురువారం 17 సెప్టెంబర్ 2026


## సస్యశ్యామలం దిశగా అనంత..!!

......జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉమ్మడిగా కృషి చేయాలి.

.....కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో సజావుగా అమలు చేయాలిలి



### "లోకల్" లో ఉనికి కై ....

# ఓట్ల కోసం "పాట్లు"..!!

....ఎన్నికలొస్తున్నాయని దీక్షల డ్రామాలకు తెర లేపారు

....మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

....రాప్తాడులో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత

....నీ అసమర్ధత వల్లే పేరూరు ప్రాజెక్టు పూర్తి కాలేదన్న పరిటాల సునీత

....సొంత ఊరికి రోడ్డు, విద్యుత్ సబ్ స్టేషన్ తెచ్చుకోలేని అసమర్ధుడు ప్రకాష్ రెడ్డి అంటూ విమర్శలు

....వారి వెంట వెళ్లేవారు వాస్తవాలు తెలుసుకోవాలని సూచన






## రివెంజ్ పాలిటిక్స్... మా నైజం కాదు..!!

.....అభివృద్ధి, సంక్షేమమే మా అజెండా: మంత్రి సవితమ్మ

....కక్ష సాధింపు రాజకీయాలు మా విధానం కాదు

....సూపర్ సిక్స్ హామీల్లో 90 శాతం అమలు చేశాం

...మున్సిపాలిటీలో 20 కోట్లతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

....పెనుకొండ మున్సిపాలిటీలోని 17, 18వ వార్డుల్లో పర్యటించిన మంత్రి సవిత



## రాప్తాడు కు....యువ రాజు..!!

....మంత్రి నారా లోకేష్ రాప్తాడు పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు

....ఈనెల 22న రాప్తాడుకు రానున్న మంత్రి నారా లోకేష్

....టిడిపి నాయకులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు సెప్టెంబర్ 16 సీమ వార్త.

ఐటి విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పర్యటనకు రాప్తాడు మండల కేంద్రంలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈనెల 22వ తేదీన మంత్రి నారా లోకేష్ రాప్తాడులో పర్యటించనున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుతో పాటు మాజీ మంత్రి పరిటాల రవి కాంస్య విగ్రహాలను రాప్తాడులో ఏర్పాటు చేస్తున్నారు. ఈ విగ్రహాలను ఆవిష్కరించేందుకు ఆయన 22వ తేదీన రాప్తాడుకు రాన్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిటాల సునీత స్థానిక టిడిపి



నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సునీత సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రాప్తాడుకు రానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో ఒక కొత్త ఉత్సాహం కనిపిస్తోందన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ తో పాటు పరిటాల రవి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నామని ఇన్ని రోజులకు ఆ కల నెరవేరబోతోందని అన్నారు. ఈ విగ్రహాల ఆవిష్కరణకు మంత్రి నారా లోకేష్ రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ పర్యటనకు సంబంధించి భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

## ప్రయాణికురాలి బంగారు నగలు తిరిగి అప్పగింత

**నిజాయితీ చాటుకున్న పుట్టపర్తి ఆర్టీసీ సిబ్బంది**

**పారిశుద్ధ్య కార్మికుల సేవా స్ఫూర్తికి అభినందనలు**

**యజమానికి అప్పగించిన డిపో మేనేజర్ ఇనాయతుల్లా**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 16 (సీమవార్త బ్యూరో) :** పుట్టపర్తి బస్ స్టేషన్ సిబ్బంది నిజాయితీకి నిదర్శనంగా నిలిచారు. ప్రయాణికురాలు మరిచిపోయిన బంగారు ఆభరణాలను భద్రపరిచి యజమానికి అప్పగించి మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం ఉదయం బస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులు ఓ చిన్న సంచిని గుర్తించారు. అందులో సుమారు 5 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు చిన్న కమ్మలు, బంగారు తాళిబొట్టు ఉన్నాయి. ఏమాత్రం ఆశపడకుండా వారు వెంటనే దానిని ఓపీఆర్ఎస్ ఏజెంట్ ఖాదర్ భాషా, అనౌన్సర్ సాయి తేజాలకు అప్పగించి డిపో మేనేజర్ ఇనాయతుల్లా దృష్టికి తీసుకెళ్లారు. కర్ణాటకలోని బాగేపల్లికి చెందిన కుంచపు వరలక్ష్మి పుట్టపర్తి నుంచి ఎస్ఎస్పీఎన్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. గమ్యస్థానానికి చేరిన తర్వాత తన సంచి మిస్ అయినట్లు గుర్తించి రైల్వే స్టేషన్ లో వెతికారు. అక్కడ దొరకకపోవడంతో ఆందోళనతో తిరిగి పుట్టపర్తి బస్ స్టేషన్ కు వచ్చి ఎంక్వైరీలో ఆరా తీశారు. తన నగలు భద్రంగా ఉండటం చూసి ఆమె సంతోషంతో ఊపిరి పీల్చుకున్నారు. డిపో మేనేజర్ ఇనాయతుల్లా చేతుల మీదుగా నగలను తిరిగి అందుకున్న ఆమె ఆర్టీసీ సిబ్బంది నిజాయితీని మనస్ఫూర్తిగా అభినందించారు. నిజాయితీగా వ్యవహరించిన పారిశుద్ధ్య కార్మికులు, సాయి తేజా, ఖాదర్ భాషాలను డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఇద్దరు కేబుల్ దొంగల అరెస్టు




**మడకశిర సెప్టెంబర్ 16 సీమ వార్త** నియోజకవర్గ పరిధిలోని అగలి మండల పరిధిలో గత కొంత కాలంగా రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తూ, మండల పరిధిలో ఉన్న సుమారు 15 మంది రైతుల బోరుబావుల యొక్క కేబుల్ వైర్లను మరియు స్టార్టర్ లను దొంగిలించిన విషయంలో, పుట్టపర్తి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ అద్వర్యంలో అగలి ఎస్సై జి. రంగడు యాదవ్ తన సిబ్బందితో కలిసి కేబుల్ దొంగతనాల విషయాన్నీ సవాలుగా తీసుకోని దర్యాప్తు చేసి, అగలి మండలం, నందరజనపల్లి గ్రామానికి చెందిన తిప్పన్న , హెచ్చి హల్లి తండా కు చెందిన ఆనంద్ లను బుధవారం 16.09.2026వ తేది అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు రూ1,50, 000/- ల విలువ చేసే 500 మీటర్ల కేబుల్ వైరు మరియు రెండు స్టార్టర్ లను స్వాదినం చేసుకొని అరెస్టు చేయడం అయినది. సంబదిత రైతులకు ఈ దినం పై అధికారుల అనుమతి మేరకు స్థానిక ఎస్సై రంగడు యాదవ్ కేబుల్ వైర్లను, స్టార్టర్ లను అందించడమైనది . మండల పరిధిలో రైతులుకు చెందిన కేబుల్ వైర్ , స్టార్టర్ లను దొంగిలించిన విషయంలో కేవలం 2 నెలల వ్యవధిలో నలుగురు దొంగలను పట్టుకొని 1000 మీటర్ల కేబుల్ వైరు మరియు 4 స్టార్టర్ లను రికవరీ చేసి, మండల పరిధిలోని 25 మంది రైతులకు అందించడం జరిగినది. రైతులు సంతోషంతో పుట్టపర్తి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కి మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ కి అగలి ఎస్సై జి రంగడు యాదవ్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## సాంకేతిక రంగంలో సర్ ఎం.వి. కృషి అపారమైనది:

**హెచ్. మహాబలేశ్వర్**



**బళ్లారి, సెప్టెంబర్ 16 సీమవార్త:** కన్నడ ప్రాంతం మరియు దేశాభివృద్ధికి అమూల్యమైన సేవలు అందించడంతో పాటు, భారతదేశ సాంకేతిక రంగంలో సర్ ఎం. విశ్వేశ్వరయ్య (సర్ ఎం.వి.) అపారమైన కృషి చేశారని ఆర్ వై ఎమ్ ఈ సి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. హెచ్. మహాబలేశ్వర్ పేర్కొన్నారు. జిల్లా కన్నడ సాహిత్య పరిషత్ మరియు నేషనల్ బసవదళం సంయుక్త ఆధ్వర్యంలో నిన్న సాయంత్రం బసవదళం ఆడిటోరియంలో జరిగిన సర్ ఎం. విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను ప్రారంభించిన అనంతరం డాక్టర్ మహాబలేశ్వర్ ప్రసంగించారు. విశ్వేశ్వరయ్య కేవలం ఒక గొప్ప ఇంజనీర్ మాత్రమే కాకుండా, కర్ణాటక సమగ్ర అభివృద్ధికి దూరదృష్టి కలిగిన నాయకుడని ఆయన కొనియాడారు. కన్నడ సాహిత్య పరిషత్, మైసూర్ బ్యాంక్, హెచ్ ఏ ఎల్, కన్నంబాడి ఆనకట్ట మరియు భద్రావతి స్టీల్ ప్లాంట్ వంటి అనేక సంస్థలు మరియు పరిశ్రమల స్థాపనలోనూ, అలాగే అనేక ప్రభుత్వ ప్రాజెక్టుల అమలులోనూ ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశంలోని అన్ని రంగాలకు చెందిన సాంకేతిక నిపుణులకు విశ్వేశ్వరయ్య వంటి మహనీయుని జీవితం మరియు విజయాలు ఆదర్శప్రాయమని ఇంజనీర్ టి. మల్లికార్జున తన ప్రత్యేక ఉపన్యాసంలో పేర్కొన్నారు. విశ్వేశ్వరయ్య భారతదేశంలోనే కాకుండా విదేశాలలోనూ సాంకేతికత ద్వారా తన ప్రతిభను చాటి, నిజమైన 'భారత రత్న'గా నిలిచి మనందరికీ స్ఫూర్తిగా నిలిచారని కే పి టి సి ఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ తిప్పరుద్ర గుండెగౌడ అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రిటైర్డ్ ఇంజనీర్ కేని బసప్ప సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. వేదికపై కల్లుడి మంజునాథ, పల్లెద బసవరాజ, బసవరాజ నవడగి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హెచ్. మల్లికార్జున మరియు సామాజిక కార్యకర్త మారిరాజగౌడ (సిరుగుప్ప) తదితరులు పాల్గొన్నారు. కన్నడ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నిష్ఠి రుద్రప్ప ప్రారంభోపన్యాసం చేశారు. చంద్‌పాషా సభికులకు స్వాగతం పలకగా, కె.వి. రవిశంకర్ వందన సమర్పణ చేశారు.

## వినాయక నిమజ్జనానికి పోలీసుల ప్రత్యేక బందోబస్తు



**డి.హీరేహాల్ సెప్టెంబర్ 16 సీమవార్త:** డి.హీరేహాల్ మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో గణనాథుడి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి, ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం నిర్వహిస్తున్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా డి.హీరేహాల్ మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీస్ సిబ్బంది ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ సిబ్బంది పర్యటిస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఎస్సై గురి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై గురుప్రసాద్ రెడ్డి కోరారు.

## మాజీ శ్రీరాములుకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



**డి.హీరేహాల్, సెప్టెంబర్ 16 సీమవార్త :** మాజీ గ్రాజ సభ్యులు శ్రీరాములు 58వ జన్మదినం సందర్భంగా టీడీపీ కార్యకర్తలు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు మాట్లాడుతూ శ్రీరాములు గారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులతో ఆయనకు మరిన్ని విజయాలు, సంతోషాలు కలగాలని కోరుతూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో కనిగిరి వన్నూరుస్వామి, కనిగిరి వంద్రి, మకాసి జయరాం, గంటె వెంకటేష్, గంటె అంజి, ఫోటో సునీల్ , తలారి సురేష్, హనుమంత , గంటె రవీంద్ర తదితరులు పాల్గొని శ్రీరాములు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు,

**ముఖ్యఅతిథిగాహాజరైన మంత్రి సతీమణి త్రివేణి,**



**తాడిమర్రి సెప్టెంబర్ 16 (సీమ వార్త)** మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు దేవర రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సత్య కుమార్ యాదవ్ సతీమణి త్రివేణి తో పాటు జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డిశ్రీనివాసులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సతీమణి త్రివేణి చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధిగా నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలే కాకుండా దేశ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజా సేవ కోసం మరెన్నో పుట్టినరోజులు జరుపుకొనిఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గంగులకుంట గోపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర గంగు కృష్ణమనాయుడు, గోవిందు గంగులప్ప, రామాంజనేయులు, ఎస్పీ పోతలయ్య, గంగయ్య, ఆర్వేటి గంగాధర్, వన్నూర్ రెడ్డి, గోనుగుంట్ల వెంకట నాయుడు, అనుగుత్తి రమణ, సురేంద్ర,వీర రాఘవ, దాసరి రామాంజనేయులు, నబి రసూల్, తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల జాబితాపై సమావేశం



**పెనుకొండ సెప్టెంబర్ 16 (సీమ వార్త):** రానున్న స్థానిక సంస్థల జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల జాబితాపై బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ ఉమాదేవి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించి,వారి అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశం సామరస్యంగా జరిగిందని ఎంపీడీఓ ఉమాదేవి తెలిపారు.కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అన్నిపార్టీల రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగారపువండ్లపల్లెలో లడ్డూకు రూ. 43,500 లడ్డూ కోసం హోరాహోరీ

**లడ్డూను కైవసం చేసుకున్న జగన్ కుమార్ రెడ్డి, గిరిజ దంపతులు**

**రూ.11,500కు వెండి వినాయక విగ్రహం**



**వేంపల్లె(చక్రాయపేట ), సెప్టెంబర్ 16, సీమవార్త :** చక్రాయపేట మండలంలోని గంగారపువాండ్లపల్లిలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలం పాట ఉత్కంఠభరితంగా జరిగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చేపట్టిన వేలం పాటలో భక్తులు పోటాపోటీగా హెచ్చు పాటలు పాడారు. చివరకు గ్రామానికి చెందిన కొప్పర్తి జగన్‌కుమార్‌రెడ్డి, సతీమణి గిరిజ రూ.43,500లకు స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు. అలాగే వినాయకుడి వెండి విగ్రహాన్ని దేవరింటి కొండా రాణి రూ.11,500లకు కైవసం చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన ఉట్టి కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో పండగ వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## ఘనంగా బొజ్జ గణపయ్యల నిమజ్జనం



**మడకశిర సెప్టెంబర్ 16 సీమ వార్త** పట్టణంలోని ఆదిరెడ్డి పాలెం లో భవ్య మంజునాథ్ ఇంటిలో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్యను బుధవారం నిమజ్జనం చేశారు. ముఖ్యంగా చిన్నారులు హయాన్స్, మీ హాన్, బొజ్జ గణపయ్యను ఊరేగింపుగా తీసుకొని ఇంటి సమీపంలోని గుంతలో వేయడం జరిగింది. చిన్నారులు అయినా కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో ఆ గణపయ్యను మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని సాగనంపడం జరిగింది. అయితే చిన్నారుల సైతం ఈ విధంగా బొజ్జ గణపయ్య పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వాల్వ్‌మ్యాన్ మృతి కేసు: సిటీ కార్పొరేషన్ కమిషనర్ మంజునాథ్‌తో సహా నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు




**బళ్లారి, సెప్టెంబర్ 16 సీమవార్త:** సిటీ కార్పొరేషన్‌లో వాల్వ్‌మ్యాన్‌గా పనిచేస్తున్న కౌల్ బజార్‌కు చెందిన ఎరిస్వామి మృతిపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాకర్లతోట ప్రాంతంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్ పైకి ఎక్కి నీటి సరఫరా గమనించేందుకు వెళ్లిన వాల్వు మెన్ ఎర్రి స్వామి ప్రమాదవశాత్తు ట్యాంకులో పడి మృతి చెందిన ఘటనకు సంబంధించి, కార్పొరేషన్ కమిషనర్ పి.ఎస్. మంజునాథ్‌తో సహా నలుగురు వ్యక్తులపై నగరంలోని ఏపీఎంసీ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది; ఈ ఘటన ఇప్పుడు విస్తృత చర్చకు దారితీసింది. సెప్టెంబర్ 9 ఉదయం కౌల్ బజార్‌కు చెందిన బి. ఎరిస్వామి (37) ఓవర్‌హెడ్ ట్యాంక్‌లో మునిగి మరణించిన ఈ ఘటన కార్పొరేషన్ యంత్రాంగంలో తీవ్ర కలకలం రేపింది. మృతుని సోదరుడు బి. మురళీ మోహన్ సెప్టెంబర్ 9న ఏపీఎంసీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రమాదకరమైన పనులు చేసే సిబ్బందికి లైఫ్ జాకెట్ల వంటి అవసరమైన భద్రతా పరికరాలను అందించడంలో కార్పొరేషన్ అధికారులు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం మరియు బాధ్యతారాహిత్యమే ఈ మరణానికి కారణమని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా, బళ్లారి సిటీ కార్పొరేషన్ కమిషనర్ పి.ఎస్. మంజునాథ్, ఇంజనీర్లు ప్రదీప్ మరియు ప్రసన్న, అలాగే కాంట్రాక్టర్ ప్రకాష్‌లపై ఏపీఎంసీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## వేంపల్లెలో లడ్డూ.. లక్ష దాటింది..!

**రూ.1.10 లక్షలకు వినాయకుడి లడ్డూ**

**వేంపల్లి సాయినగర్‌లో హోరాహోరీ వేలం.. కృష్ణ దంపతుల సొంతం**



**వేంపల్లె, సెప్టెంబర్ 16, సీమవార్త :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాల వద్ద నిర్వహిస్తున్న లడ్డూ వేలం పాటలు రోజురోజుకూ రసవత్తరంగా మారుతున్నాయి. ఉత్సవాలు ప్రారంభమై మూడు రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీపడుతున్నారు. వేలం పాటలో ఒకరు చెప్పిన ధరను మరొకరు అధిగమిస్తూ హెచ్చు పాటలు పాడుతుండటంతో మండపాల వద్ద ఉత్కంఠ నెలకొంటోంది. వేంపల్లి పట్టణంలోని సాయినగర్‌లో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లడ్డూను సొంతం చేసుకునేందుకు పలువురు పోటీపడగా.. చివరకు రూ.1,10,000ల హెచ్చు పాటతో కృష్ణ దంపతులు స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు. దీంతో సాయినగర్‌లో నిర్వహించిన వేలం పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లాలో ఇప్పటివరకు వినాయకుడి లడ్డూకు పలికిన అత్యధిక ధర ఇదేనని నిర్వాహకులు పేర్కొన్నారు. లడ్డూ వేలం పాట సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా తిలకించారు. వినాయకుడి లడ్డూను దక్కించుకోవడాన్ని భక్తులు అదృష్టంగా భావిస్తున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని మండపాల వద్ద జరిగే వేలం పాటల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రభుత్వ ఆదేశాలను దిక్కరించి బోరు బావి వాడుకకు ప్రయత్నం

తాహసిల్దార్ కు ఖ. శ్రీరాములు అనే రైతు ఫిర్యాదు



**ఓబులదేవరచెరువు (సెప్టెంబర్17)సీమవార్త:** అనధికారికంగా ప్రభుత్వ భూమిలో వేసిన బోరుబావి ని సీజ్ చేయాలంటూ వీరప్పగారిపల్లికి చెందిన కే.శ్రీరాములు అనే రైతు తాహసిల్దార్ శ్రీనివాస రెడ్డికి బుధవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రైతు శ్రీరాములు మాట్లాడుతూ.,... కొండకమర్ల గ్రామ పొలం సర్వే నంబర్ 8-6 లో ఉన్న 00.90 సెంట్ల ప్రభుత్వ భూమిలో అనధికారికంగా రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా ఓ రైతు బోరు బావి వేయించారన్నారు. అయితే బోరు బావి వేసిన సందర్భంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా అప్పట్లో వారు సంబంధిత బోరుబావిని సీజ్ చేశారన్నారు అలాగే అక్కడ ప్రభుత్వం వారు ఓ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిలో వేసిన బోరు చెల్లదంటూ ఏర్పాటు చేశారన్నారు. అయితే ఇటీవల సదరు బోరుబావికి మోటారు బిగించి వాడుకలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసిందన్నారు.ఇదే విషయాన్ని ప్రస్తుతం తాహసిల్దార్ శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. అనధికారికంగా ప్రభుత్వ భూములు వేసిన బోరుబావిని తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఇదే విషయంపై తాహసిల్దార్ శ్రీనివాసరెడ్డికి వివరణ కోరగా.... ప్రభుత్వ భూమిలో అనధికారికంగా బోరుబావి వేసిన విషయం తెలిసిన వెంటనే అప్పట్లో సీజ్ చేశామన్నారు.అక్కడ బోర్డు కూడా ఏర్పాటు చేశామన్నారు.ప్రస్తుతం జరిగిన సంఘటనపై విచారించి సదరు బోరుబావి వాడుకలోకి రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని తహహసిల్దార్ శ్రీనివాసరెడ్డి వివరించారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్ కు జన్మదిన వేడుకలు



**మడకశిర సెప్టెంబర్ 16 సీమ వార్త** విద్యార్థి పరిషత్ నాయకుడు నుండి భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి , రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వరకు మీ ప్రయాణం ఎంతో మంది కార్యకర్తలకు ఆదర్శం. ప్రతీ విషయం పైన మీకు ఉన్న అవగాహన, లోతైన మరియు స్పష్టమైన ఆలోచన, ధృఢ విశ్వాసం, అకుంఠిత దీక్ష నేటి నిద్రాణంలో ఉన్న యువతకు స్ఫూర్తి బీజేపీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మడకశిర సీనియర్ బిజెపి నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుతూ భరత మాత సేవలో ఎస్.చంద్రశేఖర్ బిజెపి రాష్ట్ర నాయకులు సింగల్ విండో డైరెక్టర ఆకాంక్షించారు.

## ఘనంగా న్యాయవాదుల దినోత్సవం

**మడకశిర సెప్టెంబర్ 16 సీమ వార్త** న్యాయవాదుల సంఘం భవనము నందు న్యాయవాదుల దినోత్సవం బుధవారం ఘనంగా జరుపుకోవడం అయింది. ఈ కార్యక్రమానికి మడకశిర జూనియర్ సివిల్ జడ్జి అశోక్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అశ్వత్థ నారాయణ , న్యాయమూర్తి అశోక్ కుమార్ ఇద్దరు కలిసి కేక్ కట్ చేసి న్యాయవాదులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వైసీ గోవర్ధన్ రెడ్డి, జి రాధాకృష్ణ, సిఎన్ శ్రీనివాసులు , రఘునాథ్ శాస్త్రి , ఉమేష్ చంద్ర, రాజన్న, లోకేష్, విజయ భాస్కర్, గోపాల్ రావు, బాబు నాయక్ ,గోపీనాథ్ కృష్ణమూర్తి ,హనుమంత రాయుడు ,కిష్టప్ప నాగరాజు. తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథులు నిమజ్జనం

ఉత్సాహంగా పాల్గొన్న యువకులు



**నల్లమాడ:సెప్టెంబర్ 16 (సీమ వార్త):** వినాయక చవితి పండుగ పురస్కరించుకొని మండలపరిధిలోని ఎద్దులవాండ్లపల్లి, గంగాపురం,తిప్పయ్యగారి పల్లి గ్రామాలలో మండపాలలో ఐదు రోజులు పాటు పూజలు అందుకున్న బొజ్జ గణపయ్యలను బుధవారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా యువకుల కోలాహలం,మహిళల నృత్య ప్రదర్శన చేస్తూ పురవీధుల్లో ఉత్సాహంగా బొజ్జ గణపయ్యలను ఊరేగించారు.పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ యువకులు కేరింతల కొడుతూ ముందుకు సాగారు.అనంతరం సమీపంలోని చెరువుల్లో వినాయక విగ్రహాలు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.నల్లమాడ మండల కేంద్రములో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని భక్తులు అట్టహాసంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలతో పాటు,అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ, శ్రీనివాసులు,యస్ఐ సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఏ. ఎం.మంజునాథ్ ఎంపిక





**బళ్లారి, సెప్టెంబర్ 16, సీమవార్త:** బళ్లారి జిల్లా కురుగోడు తాలూకాకు చెందిన ఉపాధ్యాయుడు మంజునాథ్ ఎ.ఎం.కు 2026--27 సంవత్సరానికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. చురుకైన ఆలోచన, సమయస్ఫూర్తి, క్రమశిక్షణ, నిజాయితీతో విద్యార్థులకు బోధిస్తూ అందిస్తున్న సేవలకు ఈ పురస్కారం దక్కింది. అఖండ బళ్లారి జిల్లా హడగలి తాలూకాలోని మహాజనదహళ్లి గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన మంజునాథ్.. చిన్ననాటి కష్టాలను అధిగమించి పట్టుదలతో చదువుకున్నారు. 1999 డిసెంబర్ 29న కురుగోడు సమీపంలోని జెనికెహాల్ గ్రామంలో ఉపాధ్యాయుడిగా వృత్తిని ప్రారంభించి 15 ఏళ్లపాటు సేవలందించారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల సమయం అనంతరం కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఆయన వద్ద చదువుకున్న పలువురు విద్యార్థులు పీఎస్ఐలు, పోలీసులు, వైద్యులు, ఇంజినీర్లు, జెస్కామ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగులుగా స్థిరపడ్డారు. అనంతరం ఉజ్జల్‌పేట ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో సుమారు ఐదేళ్లు పనిచేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. ప్రస్తుతం కురుగోడులోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో అభ్యసన ఆసక్తిని పెంచేందుకు క్విజ్‌లు, సరదా గణితం, రంగోలి తదితర పోటీలు నిర్వహిస్తున్నారు. పాఠశాల హాజరును పెంచేందుకు ప్రతినెలా అత్యధిక హాజరు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తితో పాటు మంజునాథ్ కవితలు కూడా రచిస్తున్నారు. కురుగోడు పండుగ సందర్భంగా ఆయన రాసిన కవితకు విశేష ఆదరణ లభించగా, పలు పత్రికల్లో ఆయన కవితలు ప్రచురితమయ్యాయి. "ఇన్నేళ్లుగా చేసిన సేవలకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని మంజునాథ్ ఎ.ఎం. తెలిపారు. మంజునాథ్‌కు పురస్కారం లభించడంపై పాఠశాల ఎస్‌డీఎంసీ అధ్యక్షుడు, ప్రధానోపాధ్యాయుడు, బోధనా సిబ్బంది, వంటశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా, తాలూకా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సభ్యులు, తాలూకా ఉద్యోగుల సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

## విద్యానగర్లో వైభవంగా గణేష్ ఉత్సవాలు...

లడ్డు వేలం ప్రక్రియలో రూ.5.67 లక్షలకు కొనుగోలు చేసిన వ్యాపారవేత్తు చెరుకూరి అనూప్ కుమార్



**బళ్లారి,సెప్టెంబరు16, సీమవార్త:** మంగళవారం నాడు, శ్రీ గౌరీ-గణేశ ఉత్సవాల్లో భాగంగా బళ్లారిలోని విద్యానగర్‌లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో లడ్డూ వేలం మరియు సుమారు 5,000 మంది భక్తులకు అన్న ప్రసాదం వితరణ జరిగింది. విద్యానగర్ ప్రజలతోపాటు నగరంలోని ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు శ్రీ గౌరీ గణేష విగ్రహాలు సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి దర్శనం చేసుకున్నారు. గణేష్ ఉత్సవాల వేడుకల్లో భాగంగా నిర్వాహకులు ఏర్పరిచిన లడ్డు వేలం పోటీల్లో మొదటి లడ్డూను విద్యానగర్‌కు చెందిన వ్యాపారవేత్త శ్రీ చెరుకూరి అనూప్ కుమార్ రూ.5,67,000కి దక్కించుకున్నారు. రెండవ లడ్డూను రాయచూర్ జిల్లా బిజెపి రైతు మోర్చా అధ్యక్షుడు శ్రీ దొరెబాబు తూము మరియు అతని కుమారుడు జయకృష్ణ తూము రూ.1,73,000కి కొనుగోలు చేశారు. మూడవ లడ్డూను విద్యానగర్‌కు చెందిన ఎమ్మెల్యే రజినీ రాజు రూ.63,000కి గెలుచుకున్నారు. బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, బుడా చైర్మన్ జె. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు పాల్గొని భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం ట్రస్ట్ అధ్యక్షుడు వై.భాస్కర్, ఉపాధ్యక్షుడు బోయపాటి విష్ణువర్ధన, కార్యదర్శి ముత్యాలరాజు, కోశాధికారి తాళ్లూరు కొండయ్య, జాయింట్ సెక్రెటరీ సీతారామయ్య , సభ్యులు ఎ.లక్ష్మీదేవి, శ్రీనివాస్‌రెడ్డి, గుర్రంమోహన్, రవికార్జున దాస్, మల్లి, రవికార్జున దాస్, తదితరులు పాల్గొన్నారు.ఖ

## పట్టణంలో ఆర్ డి టి బాలుర క్రికెట్ సెలక్షన్స్ సెప్టెంబర్ నప్రారంభం



**మడకశిర సెప్టెంబర్ 16 సీమ వార్త** పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణం నందు బుధవారం బాలుర యువ క్రికెట్ సెలక్షన్స్ ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. బాలుర క్రికెట్అండర్ 15 అండర్ 18 రెండు గ్రూపులుగా సెలక్షన్లు జరిగాయి. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి సత్యసాయి జిల్లాలోని ప్రతిభ ఉన్న గ్రామీణ మహిళా క్రికెటర్లను గుర్తించే కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ పేరుతో జిల్లా వ్యాప్తంగా చిన్నారులు బాలుర క్రికెట్ సెలక్షన్లు నిర్వహించడం జరుగుతున్నది. ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి సెలక్షన్ కమిటీ సభ్యులు యుగంధర్, ప్రవీణ్, కోఆర్డినేటర్ గ్రాస్ రూట్ లెవెల్ ఆర్డిటి ప్రతినిధి వెంకటేష, యోగానంద్, విజయ్ రాజు ,తదితరులు పాల్గొని పర్యవేక్షించారు. నియోజకవర్గంలో ని చుట్టుపక్కల ప్రాంతాల్లో చిన్నారులు బాలుర క్రికెట్ పట్ల ఆసక్తి ఉన్నటువంటి వాళ్లు స్కూళ్లు కాలేజీలు ఇతర సంస్థల్లో ఆడుతున్న 15 సంవత్సరాల లోపు ఉన్న యువ క్రికెటర్లు 18 సంవత్సరాలు లోపు ఉన్న యువ క్రికెటర్లు ఈ ఎంపికలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి , యుగంధర్ రెడ్డి,ప్రవీణ్, వెంకటేష్, విజయరాజు, యోగానంద పట్టణ సీనియర్ క్రీడాకారులు నాగేంద్ర, భక్తర్,వేణు, కోచ్ విజయ్, ఆదర్శ్, కార్తీక్, రామాంజి,ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు



**మడకశిర సెప్టెంబర్ 16 సీమ వార్త** శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు బుధవారం శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆయనకు ఆశీర్వచనం చేయగా, టీటీడీ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.శ్రీవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## వినాయకుడికి రుద్రాభిషేకం మరియు వరుణయాగం పూజలు...

మూడవ రోజూ కొనసాగిన పూజలు

వర్షాలు కురవాలని వరునయాగం

వీక్షించిన భక్తులు





**గాండ్లపెంట, సెప్టెంబర్ 16 సీమవార్త....** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కటారుపల్లి వేమన ఆలయం నందు ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి ఏర్పాటుచేసిన బలరాముడి రూపం కలిగిన వినాయక ప్రతిమ వద్ద పురోహితులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాదాపు 20 మంది రిత్వికులు(పురోహితులు) రుద్రాభిషేకం, వరుణ యాగం నిర్వహించారు. ఇక్కడి ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి వినాయక ప్రతిమ ముందు పురోహితులు వేదమంత్రాలు నడుమ స్వామివారికి రుద్రాభిషేకంతో పాటు వరుణ యాగం నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ పురోహితులు వేదమంత్రాల నడుమ వరుణదేవుడి కరుణ కటాక్షం కోసం వేదమంత్రాలు జపించారు. ఈ క్రతువును వీక్షించడానికి పరిసర గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముఖ్యంగా ఇక్కడ జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలను తిలకించడానికి కదిరి పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అనంతరం భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# అట్టహాసంగా వినాయకుల నిమజ్జనం...





**శోభాయాత్రగా కొనసాగిన గణపయ్యల ఊరేగింపు**

**నృత్యం చేసిన యువకులు**

**పోటాపోటీగా లడ్డువేలం**

**చెరువుల్లో గణపయ్యల నిమజ్జనం**

**తుది వీడ్కోలు పలికిన భక్తులు**

**గాండ్లపెంట, సెప్టెంబర్ 16 సీమవార్త....** డప్పుల వాయిద్యాలు, యువతీ యువకుల నృత్యాలు నడుమ గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ బొజ్జ గణపయ్యల శోభాయాత్ర అట్టహాసంగా జరిగింది. మండల వ్యాప్తంగా మూడు రోజులు పాటు పూజలు అందుకున్న పార్వతీ తనయుడికి భక్తులు బుధవారం తుది వీడ్కోలు పలుకుతూ వేపల కుంట దగ్గర గండిచెరువులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. మండల కేంద్రంతోపాటు, మండలంలోని వేపరాల, రెక్క మాను, పాయకట్టు, చామలగొంది, ముల మీద పల్లి, సామ చేనుబైలు, ఎర్రచేనుపల్లి, తూ పల్లి, వంకపల్లి, సోమయాజులపల్లి, జీనులకుంట, కటారుపల్లి, గొడ్డు వెలగల, తుమ్మలబైలు పెద్ద తాండ నీరు కుంట్ల పల్లి, కమతంపల్లి తదితర గ్రామాల్లో బుధవారం బొజ్జ గణపయ్యలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని చెరువులు, బావుల్లో నిమజ్జనం చేశారు. యువకులు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ ముందుకు సాగారు. ఈ ఊరేగింపులో యువకులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గడిపారు. డప్పులు వాయిద్యాల నడుమ సినీ గేయాలకు పలు గ్రామాల్లో యువతీ యువకులు నృత్యం చేశారు. అలాగే మంగళవారం రాత్రి అన్ని గ్రామాలలో అన్నదానము నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లడ్డూ వేలం పాటలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వామివారి లడ్డును దక్కించుకునేందుకు యువకులు పోటీపడ్డారు. మండలంలోని రెక్కమాను గ్రామంలో ఈశ్వరమ్మ దంపతులు 85 వేల రూపాయలు పెద్ద మొత్తంలో పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. మండల వ్యాప్తంగా జరిగిన గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై సుమతి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## అనంతపురం 31వ డివిజన్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**ఓబుళదేవర నగర్ లో అన్నదాన కార్యక్రమం – పెంచలపాటి కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహణ**



**అనంతపురం, సెప్టెంబర్ 16 సీమ వార్త సాయంత్రం:** అనంతపురం నగరంలోని స్థానిక 31వ డివిజన్ ఓబుళదేవర నగర్ లో వినాయక చవితి ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వినాయక మండపంలో మూడవ రోజు వేడుకల్లో భాగంగా పెంచలపాటి బ్రహ్మానందరెడ్డి, లక్ష్మి దంపతుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా లాగానే ఈ ఏడాది కూడా వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేస్తున్నామని, స్వామి ఆశీసులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం వైసీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి, ఆలమూరు శ్రీనివాసుల రెడ్డి, ఎద్దుల అమర్నాథ్ రెడ్డి, రియాజ్, మనోజ్, రఫీ, ఓబుళదేవర నగర్ యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**పేస్కేలు అమలుతో పాటు వేతనాలు పెంచాలని డిమాండ్**

**నామినీల నియామకం, ప్రమోషన్లలో న్యాయం చేయాలి**

**సమస్యలు పరిష్కారం కాకపోతే నిరవధిక సమ్మె : సంఘం నేతలు**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 16 (సీమవార్త బ్యూరో) :** “రూ.10,500 వేతనంతో నేటి పరిస్థితుల్లో కుటుంబాలు బ్రతకడం కష్టంగా మారింది. తెలంగాణ మాదిరిగా పేస్కేలు అమలు చేసి వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలి” అని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు ఓబులేసు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్ వద్ద సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపి జిల్లా డీఆర్వో కొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో సుమారు 20 వేల మందికి పైగా వీఆర్ఏలు పనిచేస్తున్నారని, 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెంచిన రూ.10,500 వేతనమే నేటికీ కొనసాగుతోందని తెలిపారు. ధరలు విపరీతంగా పెరగడంతో కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని, వెంటనే వేతనాలు పెంచాలని కోరారు. నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా నియమించాలని, వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో అర్హులకు కారుణ్య నియామకం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీసర్వేలు, ఎన్నికల విధులు, భూమి శిస్తులు, కార్యాలయాల్లో వాచ్ మెన్ డ్యూటీలు వంటి అదనపు బాధ్యతల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోతే నిరవధిక సమ్మెకు వెళ్లాలని జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగాధ్రి, వేమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు.



**పెనుకొండ సెప్టెంబర్ 16 సీమవార్త.** పట్టణంలో బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోపినాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి జన్మదిన సందర్బంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం సత్యసాయి బాబా లిక్విడ్ లవ్ ప్రోగ్రామ్ లో భాగంగా సత్వరం అత్యవసర మైనవారికి రక్తదానం చేయుటకు రక్తదాత నమోదు కార్యక్రమం చేయుటకు రక్తదాన నమోద కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అక్కడ కి వచ్చిన రోగులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమం లో బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోపినాథ్, డాక్టర్లు అశ్వర్ధనారాయణ, రాజశేఖర్,సేవా కో ఆర్డినేటర్ సీతారాములు, మెడికల్ కో ఆర్డినేటర్ కిరణ్ కుమార్, ఫ్యామిలీ ప్లానింగ్ చంద్ర, హైల్త్ సూపర్ వైజర్ నాగరాజు,సత్యసాయి సేవాసమితి అధ్యక్షులు శంకరప్ప, బీజేపీ నాయకులు అనంతపురం జిల్లా ఎస్సీ మోర్చా అధ్య క్షులు రామకృష్ణ,మమత, రామాంజనేయులు, మేకల రవి,హనమంతు యాదవ్,ముత్యాలమ్మ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వివక్ష లేని సామాజిక భద్రత పింఛన్ల మంజూరు చేయాలి

**అర్హత నీ ప్రామాణికంగా పింఛన్ల ఎంపిక చేపట్టాలి**



**మడకశిర సెప్టెంబర్ 16 సీమ వార్త** రాజకీయ పక్షపాతం లేకుండా కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను అర్హులైన పేదలందరికీ పార్టీలతో సంబంధం లేకుండా మంజూరు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి డిమాండ్ చేయడం జరిగింది. ఆందోళన లో అర్హత కలిగిన లబ్ధిదారులు గత ప్రభుత్వ మద్దతుదారులనే నెపంతో వృద్ధులు వితంతువులు డప్పు కళాకారులు చర్మకారుల పింఛన్ల సంబంధించిన గ్రామ సచివాలయంలో సచివాలయ సిబ్బందిపై కొంతమంది చోటామోటా టిడిపి నాయకులు రాజకీయ ఆధిపత్యం చూపిస్తూ మేము చెప్పిన వారికే పెన్షన్లు ఆన్లైన్ లో అప్లై చేయాలని సిబ్బందిపై ఒత్తిడి చేయడం సిగ్గుచేటు గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అర్హత హే ప్రామాణికంగా కుల మతాలకు పార్టీలకు అతీతంగా సామాజిక భద్రత పింఛన్లు మంజూరు చేయడమైనది .కావున గ్రామ సచివాలయ ఉద్యోగులు ఏ పార్టీకీ అనుకూలంగా కాకుండా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రజలందరికీ పారదర్శకంగా సేవలు అందించేలా కృషి చేయాలని డిమాండ్ చేస్తూ అప్లై చేయడానికి ఈ నెల సెప్టెంబర్ 30 వరకు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము అన్నారు

## పోలింగ్ కేంద్రాల జాబితాపై సమావేశం

**రాజకీయ పార్టీల నాయకులతో అభ్యంతరాల పై చర్చ**



**నల్లమాడ సెప్టెంబర్ 16 (సీమ వార్త):** రానున్న స్థానిక సంస్థల జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అధికారులు బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించి,వారి అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశం సామరస్యంగా జరిగిందని ఎంపీడీవో అంజినప్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డివిజనల్ డెవలఫ్ మెంట్ అధికారి నరేంద్ర కుమార్,ప్రభుత్వ అధికారులు,అన్నిపార్టీల రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర సెప్టెంబర్ 16 సీమ వార్త** శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు తిరుమల క్షేత్రంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ పవిత్ర మహోత్సవంలో వై భాగంగా శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించే అరుదైన, ఆధ్యాత్మిక ఘట్టంలో మడకశిర శాసనసభ్యులు ఎం. ఎస్. రాజు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర యువ నాయకులు, మంత్రి నారా లోకేష్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి. ఆర్. నాయుడు తో కలిసి ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజు శ్రీవారికి పట్టు వస్త్రాలను అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించారు.

## పట్టణంలో సంక్షేమ దివ్యాంగ సేవా కేంద్రం ప్రారంభం



**మడకశిర సెప్టెంబర్ 16 సీమ వార్త** పట్టణంలో సక్షమ్ దివ్యాంగ సేవా కేంద్రాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల (వికలాంగుల) చైర్మన్ నారాయణస్వామి, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు డాక్టర్ వెంకట రమణ, మడకశిర పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మడకశిర కన్వీనర్ నాగరాజు, మండల విద్యాధికారి శ్రీనివాస భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగులకు వీల్‌చైర్లు, వినికిడి పరికరాలు, కార్డులను పంపిణీ చేశారు.

## బళ్లారిలో సెప్టెంబర్ 18 నుండి మూడు రోజుల ధ్యాన శిబిరం




**బళ్లారి, సెప్టెంబర్16 సీమవార్త:** నగరంలోని సంగనకల్లు రోడ్డులో ఉన్న కె.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 18, 19 మరియు 20 తేదీలలో మూడు రోజుల ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పిరమిడ్ మెడిటేషన్ మాస్టర్ మరియు యోగి గ్రాండ్ మాస్టర్ అరుణ్ కుమార్ ప్రకటించారు. స్థానిక పత్రికభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బ్రహ్మర్షి పితామహ డా.సుభాష్ పత్రీజీ ఆశీస్సులతో, తన పర్యవేక్షణలో మరియు ‘పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూవ్‌మెంట్’ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ధ్యాన పద్ధతులు, ధ్యానం యొక్క ప్రాముఖ్యత మరియు దైనందిన జీవితంలో దానివల్ల కలిగే మానసిక, శారీరక, ఆధ్యాత్మిక ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. ధ్యానం ద్వారా మానసిక ఏకాగ్రత, మానసిక ప్రశాంతత మరియు ఆత్మ సాక్షాత్కారానికి సంబంధించిన అంశాలను ఈ కార్యక్రమంలో పరిచయం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో సుమారు 5,000 మంది ధ్యాన సాధకులు పాల్గొంటారని అంచనా. ప్రజాసేవ దృక్పథంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనేవారికి ఉచిత ప్రవేశం, భోజనం మరియు వసతి కల్పిస్తారు. బళ్లారి జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అరుణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో రెండు గంటల పాటు నిరంతర మౌన ధ్యాన సెషన్ మరియు ఒక గంట పాటు ఆత్మ సాక్షాత్కారంపై తరగతి ఉంటాయి. సెప్టెంబర్ 18 (ఉదయం 9 నుండి రాత్రి 9 వరకు), సెప్టెంబర్ 19 (తెల్లవారుజామున 4 నుండి రాత్రి 9 వరకు) మరియు సెప్టెంబర్ 20 (తెల్లవారుజామున 4 నుండి సాయంత్రం 5 వరకు) వివిధ ధ్యాన మరియు ఆత్మ సాక్షాత్కార కార్యక్రమాలు నిర్వహించబడతాయి. పాల్గొనేవారికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం మరియు రాత్రి భోజన ఏర్పాట్లు ఉంటాయి. ధ్యానాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా దాని ప్రాముఖ్యతను తెలుసుకోవడానికి ప్రజలకు ఈ శిబిరం ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది; ఆసక్తి గల వ్యక్తులు ఇందులో పాల్గొనాలని నిర్వాహకులు ఆహ్వానించారు. మరిన్ని వివరాల కోసం 9380080586, 9902462248 లేదా 8217316844 నంబర్లను సంప్రదించగలరు. ఈ విలేకరుల సమావేశంలో హనుమనగౌడ, పరశురామ్, బాలకృష్ణ, శ్వేత, విజయలక్ష్మి మరియు మహేష్ పాల్గొన్నారు.

# అడవిలో గజేంద్రుని అవతారంలో కొలువుదీరిన బొజ్జ గణపయ్య

**మట్టి వినాయకుడి వినూత్న అలంకరణకు పోటెత్తిన భక్తులు**

**మత సామరస్యం, సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా గజముఖ వినాయక కమిటీ యూత్**





**పుట్టపర్తి, సెప్టెంబర్ 16 (సీమవార్త బ్యూరో) :** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి బీసీ కాలనీలో గజముఖ వినాయక కమిటీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అడవిలో గజేంద్రుని మట్టి వినాయక మండపం ఈ ఏడాది వినాయక ఉత్సవాల్లోనే అత్యంత విశిష్టమైనదిగా నిలుస్తోంది. ఇతర మండపాల్లో దర్శనమిస్తున్న సంప్రదాయ అలంకరణలకు భిన్నంగా, పూర్తి అటవీ నేపథ్యంలో సహజసిద్ధంగా రూపొందించిన ఈ మండపం చూసిన ప్రతి ఒక్కరినీ కట్టిపడేస్తోంది. ఏనుగు ద్వారంతో ఆకట్టుకుంటున్న గజముఖ వినాయక మండపం : మండపం బయటి ముఖద్వారాన్ని కమిటీ సభ్యులు ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దారు. భారీ ఏనుగు ప్రతిమతో రూపొందించిన ప్రవేశ ద్వారం, ఇరువైపులా మూషిక రాజాల బొమ్మలతో ద్వారం శోభాయమానంగా కనిపిస్తూ దూరం నుంచే భక్తులను ఆహ్వానిస్తోంది. ముందు భాగంలో మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు సంప్రదాయ శోభను చాటుతున్నాయి. పైనుంచి వేలాడుతున్న మర్రి ఊడలతో రూపొందించిన గుహ ఆకారపు ప్రవేశ ద్వారం గుండా భక్తులు అడవిలోకి అడుగుపెడుతున్న అనుభూతితో లోపలికి వెళ్తున్నారు. లోపల పచ్చని పచ్చిక బయలు, చుట్టూ ఏనుగులు, జింకలు తదితర వన్యప్రాణుల మధ్య పెద్ద తుమ్మ మొద్దుపై ఠీవీగా కూర్చున్న బొజ్జ గణపయ్య దర్శనమిస్తున్నాడు. స్వామి శిరస్సుపై గాంఢ్రిస్తున్న పెద్దపులి, చుట్టూ కవచంలా చుట్టుకున్న అనకొండలాంటి భారీ పాము, పాదాల చెంత నాట్యమాడుతున్న నెమలి, మూషికం.. ఇలా ప్రతి అంశంలోనూ సూక్ష్మమైన కళాత్మకత ఉట్టిపడుతోంది. పర్యావరణ సందేశాన్ని చాటుతూ మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించడం మరో విశేషం. రాత్రివేళ రంగురంగుల విద్యుత్ దీపాలు, సీరియల్ లైట్ల కాంతుల్లో మండపం దేదీప్యమానంగా వెలిగిపోతోంది. పచ్చదనం నేపథ్యం, లైటింగ్ ఎఫెక్ట్స్‌తో భక్తులు సెల్ఫీలు తీసుకుంటూ సంబరపడుతున్నారు. ఈ ఉత్సవాల్లో మత సామరస్యం వెల్లివిరిసింది. ముస్లిం సోదరులు సిద్దు, రహీం, బషీర్ కుటుంబ సభ్యులు పండ్లు, పూలతో రూపొందించిన భారీ గజమాలను విరాళంగా అందించారు. గణేష్ సర్కిల్ నుంచి ట్రాక్టర్‌పై డ్రమ్స్ వాయిద్యాలు, పిల్లలు, పెద్దల నృత్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామికి సమర్పించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. బుధవారం సాయంత్రం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్నదానానికి వందలాది మంది భక్తులు హాజరై ప్రసాదం స్వీకరించారు. ఉదయం ప్రత్యేక పూజలు, గణపతి హోమం, రాత్రివేళ సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు తమదైన శైలిలో వేసిన స్టెప్పులతో ప్రేక్షకులను అలరించారు. చందాలు వేసుకుని, రాత్రింబవళ్లు శ్రమించి వినూత్నంగా మండపాన్ని తీర్చిదిద్దిన గజముఖ వినాయక కమిటీ యూత్ సభ్యులను స్థానికులు, భక్తులు, పెద్దలు మనసారా అభినందిస్తున్నారు.

## సాంప్రదాయ పద్ధతిలో వినాయక నిమజ్జనం

**ఆదర్శంగా నిలుస్తున్న గ్రామాలు**





**సోమందేపల్లి, సెప్టెంబర్ 16 సీమ వార్త** వినాయక చవితిని ఎంత భక్తి శ్రద్ధలతో మూడురోజులుగా పూజలు చేసి, అదే భక్తితో భజనలు, తప్పేట్లు, తాళమేలాలతో సాంప్రదాయ పద్ధతిలో గ్రామాల్లో బుధవారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొనతట్టుపల్లి, కేతగానిచెరువు, ముద్దపుకుంట సోమందేపల్లి లో కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ నిమజ్జనం ఎలాంటి డీజే లు ఆర్భాటాలు లేకుండా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిమజ్జనం చేశారు. గత మూడు రోజులుగా వినాయక మండపాల వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాల, అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం సాంప్రదాయ పద్ధతిలో వినాయక నిమజ్జనం చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## అనాధలకు కడుపు నింపిన... సత్యన్న జన్మదిన కానుక.

**...అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సత్యన్న సేన..**

**... ఆమడగూరు మాతృశ్రీ అనాధ ఆశ్రమంలో... సత్యన్న పేరిట సేవ కార్యక్రమాలు.**



**అమడగూరు సెప్టెంబర్ 17 సీమ వార్త** బీజేపీ జాతీయ నాయకులు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా సత్యన్నసేన కొక్కంటి టీం ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా అమడగూరు మండలం లోని మతృ శ్రీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్యన్నసేన మరియు వందేమాతరం టీం సభ్యులు పాల్గొన్నారు సత్యన్నసేన టీం సభ్యులు మాట్లాడుతూ సత్యకుమార్ యాదవ్ ఒక సామాన్య కుటుంబం లో జన్మించి బీజేపీ జాతీయ స్థాయి కి స్వయం కృషితో ఎదిగి ఈ రోజు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నతమైన స్థాయికి ఎదిగారు ఆయన ఎంతోమంది కి సహాయం చేస్తూ ఎంతో మంది ఆయన్ని నమ్ముకున్న వాళ్లకు అండగా ఉండడంతో పాటు ఎవరికి ఏ అవసరం వచ్చిన తక్షణమే సహాయం చేస్తూ అలాగే సామాన్య ప్రజలకు ఎంతో సహాయం చేస్తు అన్న ఆయన స్పూర్తితో మా సత్యన్నసేన టీం చాలా సంవత్సరాలు గా సేవా కార్యక్రమాలు చేస్తు గతంలో కూడా ఇదే వృద్ధాశ్రమంలో చేసిన కార్యకర్తలు గుర్తు చేస్తూ ఈ సేవా కార్యక్రమాలన్నింటికి స్ఫూర్తి దాయకమయిన సత్యకుమార్ పుట్టిన రోజు సంధర్భంగా బంగవంతుని ఆశీస్సులు ఉండాలి అని మన అందరి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నాము అన్నారు.

## ఎన్. పి. కుంట మండలంలో ఘనంగా వినాయక నిమజ్జనం....



**నంబులపూలకుంట, సెప్టెంబర్ 16 ( సీమ వార్త):** నంబులపూలకుంట మండలంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మండలంలోని పలు గ్రామాలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మేళతాళాలు, భక్తిగీతాల నడుమ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక నిమజ్జన ఊరేగింపుల్లో యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పులు, బ్యాండ్ల మోతలతో పాటు భక్తుల జైజైకారాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. పలుచోట్ల యువత కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారు. గణనాథుడికి చివరి పూజలు నిర్వహించిన అనంతరం విగ్రహాలను నిమజ్జన ప్రాంతాలకు తరలించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి, ఊరేగింపు మార్గాల్లో భద్రతా చర్యలు చేపట్టారు. సంబంధిత అధికారులు, సిబ్బంది నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు."గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా" అంటూ భక్తులు నినాదాలు చేస్తూ గణనాథుడికి వీడ్కోలు పలికారు. భక్తిశ్రద్ధలతో జరిగిన వినాయక నిమజ్జనంతో మండలంలో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి.

## వరుసగా ఐదోసారి వినాయకుని లడ్డు ని దక్కించుకున్న గుమ్మనూరు కుటుంబం



**గుంతకల్ సెప్టెంబర్ 16 సీమా వార్త** అంతపురం జిల్లా గుంతకల్ పట్టణం, పట్టణంలో గల స్థానిక భాగ్యనగర్ కొత్త కొట్టాల, కేకేఎల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో వరుసగా కని విని ఎరగని రీతిలో ఐదవ సారి పార్వతి తనయుడు గణనాథుని, లడ్డూని వేలం పాటలో 20000 రూపాయలకు, జాతీయ మానవ హక్కుల సమితి రాయలసీమ జోనల్ అధ్యక్షులు, మరి యు జర్నలిస్ట్ గుమ్మనూరు నాగార్జున కుటుంబ సభ్యులు, ఈ సందర్భంగా గుమ్మనూరు నాగార్జున, గుమ్మనూరు జయ కుమారి, గుమ్మనూరు తరుణ్ కృష్ణ,మాట్లాడుతూ ఈ సంవత్సరంతో వరుసగా ఐదోసారి గణనాథుని యొక్క దివ్య ప్రసాదమైన లడ్డూని దక్కించుకోవడం జరిగిందని, సదా ఆ గణనాథుని సేవలో ఎల్లప్పుడూ ఉంటామని, పార్వతి పుత్రుడైన వినాయకుని చల్లని ఆశీస్సులు మా పైన ఎల్లవేళల ఉండాలని, ఆ గణనాథుని ఆశీస్సుల వల్లే, గత నాలుగు సార్లు, దాదాపుగా 30, 40, 50 వేల రూపాయలలో లడ్డూని దక్కించుకోవడం జరిగిందని, కానీ ఐదోసారి గణనాథుని దివ్య ఆశీస్సుల వల్ల 20వేల రూపాయలకే దివ్య ప్రసాదాన్ని సొంతం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. మరియు ఆ గణనాథుని యొక్క దివ్య ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, అందరూ కలిసిమెలిసి కలిసికట్టుగా, రాగద్వేషాలు లేకుండా, జీవించాలని ఆ గణనాథుని గుమ్మనూరు కుటుంబ సభ్యులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కేకేఎల్ కమిటీ సభ్యులు హరి, కిట్టు, పరశి, సాయి కుశల్, మంజు, మరియు భక్త మహాశయులు పాల్గొన్నారు.

## అనంతపురం 31వ డివిజన్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**ఓబుళదేవర నగర్ లో అన్నదాన కార్యక్రమం - పెంచలపాటి కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహణ**



**అనంతపురం, సెప్టెంబర్ 16 సీమ వార్త సాయంత్రం:** అనంతపురం నగరంలోని స్థానిక 31వ డివిజన్ ఓబుళదేవర నగర్ లో వినాయక చవితి ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వినాయక మండపంలో మూడవ రోజు వేడుకల్లో భాగంగా పెంచలపాటి బ్రహ్మానందరెడ్డి, లక్ష్మి దంపతుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా లాగానే ఈ ఏడాది కూడా వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేస్తున్నామని, స్వామి ఆశీసులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం వైసీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి, ఆలమూరు శ్రీనివాసుల రెడ్డి, ఎద్దుల అమర్నాథ్ రెడ్డి, రియాజ్, మనోజ్, రఫీ, ఓబుళదేవర నగర్ యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీజే లకు దూరంగా సాంప్రదాయ పద్ధతులలో నిమజ్జనం చేయాలి జిల్లా ఎస్పీ



**సోమందేపల్లి సెప్టెంబర్ 16 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని పలు వినాయక మండపాలను మంగళవారం రాత్రి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని నిమజ్జన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. నాయక ఉత్సవాల నిర్వహణ శాంతి భద్రతల పరిస్థితిని పరిశీలించేందుకు మండలంలో విస్తృతంగా పర్యటించారు. నిమర్జనం కార్యక్రమంలో డీజే లకు దూరంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా సాంప్రదాయ పద్ధతిలో మంగళ వాయిద్యాలు భజనలు తదితరులతో నిమజ్జనశోభాయాత్రనిర్వహించుకోవాలన్నారు. డీజే రహిత నిమజ్జనంపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు స్థానిక ఎస్సై సుధాకర్ యాదవ్ తీసుకున్న చొరవను ప్రత్యేకంగా అభినందించారు. దుర్గా నగర్ కు చెందిన వినాయక మండపం కమిటీ సభ్యులు ఎస్పీ సతీష్ కుమార్, సీఐ రాఘవన్, ఎస్ఐ సుధాకర్ యాదవ్ లకు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.

## నేడు ఓడి చెరువులో వినాయకుడి నిమజ్జనం



**ఓబులదేవరచెరువు (సెప్టెంబర్16) సీమ వార్త సాయంత్రం:**మండల కేంద్రమైన ఓడి చెరువులో గురువారం వినాయక నిమజ్జనం కార్యక్రమం జరగనుంది. బస్టాండ్ ఆవరణంలో కొలువుదీరిన గణేష్ మండప నిర్వాహకులు జోగి మధు ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే నిమజ్జన కార్యక్రమం సందర్భంగా యువకులు, చిన్నారులు, నిర్వాహకులు,ప్రజలు పోలీసుల సూచన మేరకు నిమజ్జన కార్యక్రమానికి సహకరించాలని జోగి మధు కోరారు.నిమజ్జన సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఎవరు ఎలాంటి అల్లర్లకు,గొడవలకు దిగకుండా శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.గురువారం రాత్రి గ్రామంలోని అన్ని వినాయక విగ్రహాల వద్ద యధావిధిగా ప్రత్యేక పూజలు,భజనలు ఆలయ మండప నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

## సమ్మెకు సైరన్ ముగించిన... గ్రామ రెవెన్యూ సహాయకులు.

**... తాసిల్దార్ మధు నాయక్ కు సమ్మె నోటీసిచ్చిన... వీఆర్వోలు.**



**గోరంట్ల సెప్టెంబర్ 16 సీమ వార్త.** గ్రామ రెవెన్యూ సహాయకుల సమ్మె ప్రకటన గ్రామ రెవెన్యూ సహాయకుల జేఏసీ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈనెల 16 నుండి గ్రామ రెవెన్యూ సహాయకులు పూర్తి స్థాయిలో సమ్మెలో పాల్గొనాలనిబి నిర్ణయించడం జరిగింది.మన న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు మా ఈ పోరాటం ఆగదు. ఈ సందర్భంగా వారు డిమాండ్ల లో భాగం గావి.ఆర్.ఏ.లందరికీ తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలిబి.అర్హులైన వి.ఆర్.ఏ.లుగా పనిచేస్తున్న వారందరికీ వన్ టైమ్ సెటిల్మెంట్ విధానంలో వీ అర్ ఓ లుగా పదోన్నతి కల్పించాలి నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వి.ఆర్.ఏ.లుగా నియమించాలి.గోరంట్ల మండలం గోరంట్ల మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకులందరం కలిసి16-09-2026న గోరంట్ల తహశీల్దార్ కి సమ్మె నోటీసు / రిప్రజెంటేషన్ అందజేయడం జరిగింది.మన హక్కుల కోసం... మన న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం... మన భవిష్యత్తు కోసం. ప్రభుత్వం మా న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు మా పోరాటం కొనసాగుతుంది.

## వినాయక విగ్రహ ఏర్పాటుకు టీడీపీ నాయకుల ఆర్థిక సాయం

- కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు



**లేపాక్షి సెప్టెంబర్ 16 సీమ వార్త :** హిందూపురం శాసనసభ్యులు నందమూరిబాలకృష్ణ ఆశీస్సులతో లేపాక్షి గ్రామంలోని వీవర్స్ కాలనీలో వినాయక చవితి పర్వదినం సంద ర్భంగా వినాయక విగ్రహాన్ని వీవర్స్ కాలనీ ప్రజలు కోరిక మేరకు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్ రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని నిర్వా హకులకు మంగళ వారం అందజేశారు. ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ పిలుపు మేరకు గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన పెంచేం దుకు, పండుగలను వైభవంగా నిర్వహిం చేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ తెలిపారు. స్వామివారి ఆశీ స్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తాము కోరిన వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్ లకు కాలనీవాసులు, వినాయక మండలి నిర్వాహకులు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

## గణేష్ నిమజ్జనంలో యువకులు జాగ్రత్తగా ఉండాలి



**మడకశిర సెప్టెంబర్ 16 సీమ వార్త** వినాయక నిమజ్జనంలో యువకులు జాగ్రత్తగా ఉండాలని టిడిపి నాయకుడు ఎల్లోటి శంకర్ తెలిపారు. ఎంతో ఉత్సాహంగా యువకులు ప్రత్యేకంగా బొజ్జ గణపయ్యలను ఏర్పాటు చేయడం జరిగిందని అయితే నిమజ్జన కార్యక్రమంలో ఏమాత్రం పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించి స్వామి వారిని సాగనంపాలని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా యువత ప్రత్యేక ఆకర్షణగా నిలబడటానికి పసుపు రంగు చొక్క ఎంతో ఆదర్శంగా ఉంటుందని ఈ సందర్భంగా శంకర్ యువకులకు కితాబిచ్చారు. ఏమాత్రం ఆ జాగ్రత్త పడకుండా బొజ్జ గణపయ్యను నీటిలో వదలడానికి యువకులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## కడమలకుంటలో సుడో నక్సలైట్ వెంకటేష్ అరెస్ట్.





**పావగడ సెప్టెంబర్ 16 సీమవార్త** పావగడ: రైతు పంప్‌సెట్ వద్ద నాటు బాంబు పేల్చి, నక్సల్ పేరుతో డబ్బు డిమాండ్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడనే ఆరోపణలపై తాలూకాలోని కనికలబండె గ్రామానికి చెందిన ఉప్పర వెంకటేష్‌ను పోలీసులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. తాలూకాలోని కసబా హోబళీ కడమలకుంట గ్రామం కొండ దిగువన రాత్రి 11 గంటల సమయంలో ఆపరేషన్ నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడైన వెంకటేష్ కనికలబండె గ్రామ రైతు కరియన్న పొలంలోని పంప్‌సెట్ వద్ద నాటు బాంబు పేల్చి హత్యాయత్నం చేశాడు. అనంతరం సీపీఐ, సీపీఎం పీపుల్స్ వార్, జనశక్తి, దేవన్ దళం పేర్లతో లేఖ రాసి రూ.5 లక్షలు ఇవ్వకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బెదిరించాడని ఆరోపణ. ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది.ఆదివారం నుంచే ఏఎస్పీ గోపాల్ నేతృత్వంలో జిల్లా పోలీసు బృందం గాలింపు చర్యలు ప్రారంభించింది. పక్కా సమాచారం మేరకు కడమలకుంట కొండ దిగువన కూర్చున్న వెంకటేష్‌ను మధుగిరి డీవైఎస్పీ మంజునాథ్, పావగడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు సురేష్, కొట్రేష్, మధుగిరి సీఐ హనుమంతరాయప్ప, ఎస్సై సునీల్ సహా 120 మందికి పైగా సిబ్బంది ఆపరేషన్ నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం నిందితుడిని విచారిస్తున్నారు, నిజానిజాలు పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం మండల అధ్యక్షులు



**టి. సుండుపల్లె సెప్టెంబర్ 16సీమ వార్త**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సుండుపల్లి మండల స్థాయి టీడీపీ క్యాడర్ సమావేశం బుధవారం మండల టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని పలు అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు.మండలంలోని సీసీ రోడ్లు లేని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించాలని, వీధి లైట్లు లేని ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అలాగే మండల వ్యాప్తంగా దెబ్బతిన్న డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని కోరారు.వర్షాలు లేక మండలంలో నీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని సమావేశంలో తీర్మానించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# -- సమతుల్య ఆహారం -- సంపూర్ణ ఆరోగ్యం

-- ఘనంగా 9 వ రాష్ట్రీయ పోషణ మహోత్సవం



**సోమందేపల్లి సెప్టెంబర్ 16 సీమ వార్త** మండల ప్రాజెక్టు పరిధిలో ఘనంగా 9 వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రమీల, సోమందేపల్లి మండల తహసీల్దార్ మారుతి ,ఎంపీడీఓ వెంకటలక్ష్మి, పీహెచ్‌ఎన్ పార్వతమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ సమాజంలో పోషకాహారంపై అవగాహన పెంపొందించి ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించేలా ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు మరియు మహిళలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. శరీర ఎదుగుదలకు, కండరాల నిర్మాణానికి, కణజాలాల అభివృద్ధికి, శరీరంలో దెబ్బతిన్న కణజాలాల పునరుద్ధరణకు ప్రోటీన్ ఎంతో ముఖ్యమైన పోషక పదార్థమని వివరించారు. పిల్లల శారీరక ఎదుగుదలతో పాటు మెదడు అభివృద్ధికి కూడా తగిన పోషకాహారం అవసరమని తెలిపారు.పప్పులు, కందులు, పెసలు, శనగలు, మినుములు, సోయా వంటి పప్పుధాన్యాలు, పాలు, పాల పదార్థాలు, వేరుశెనగ, బాదం, ఇతర గింజలు వంటి స్థానికంగా లభించే ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో తగిన మోతాదులో చేర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా కేవలం ఒకే రకమైన ఆహారంపై ఆధారపడకుండా బియ్యం లేదా చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, వివిధ రకాల కూరగాయలు, పండ్లు, పాలు మరియు ఇతర పోషక పదార్థాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు తమ ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం తీసుకోవాలని, బాలింతలు తగినంత పోషకాహారం తీసుకుంటూ శిశువుకు తల్లిపాలు అందించాలని సూచించారు.చిన్నారులకు వయస్సుకు తగిన విధంగా వివిధ రకాల పోషకాహారాన్ని అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. పిల్లలకు అధికంగా ప్యాకేజ్డ్ ఫుడ్, జంక్ ఫుడ్, అధిక ఉప్పు, చక్కెర కలిగిన ఆహార పదార్థాలు ఇవ్వకుండా ఇంట్లోనే తయారు చేసే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అలవాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు వివిధ రకాల పోషకాహార వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. స్థానికంగా సులభంగా లభించే పదార్థాలతో తక్కువ ఖర్చుతో తయారు చేయగలిగే పోషకాహార వంటకాలను ప్రదర్శించి వాటిలో ఉండే పోషక విలువలను మహిళలకు వివరించారు.ప్రతి కుటుంబం తమ రోజువారీ ఆహారంలో వైవిధ్యాన్ని పాటించి, "సమతుల్య ఆహారం -- సంపూర్ణ ఆరోగ్యం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సోమందేపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్లు శుభారాణి, నాగరాణి, లలితమ్మ, మంజుల, సోమందేపల్లి, పరిగి మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడీ సహాయకులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతపురం 31వ డివిజన్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

ఓబుళదేవర నగర్ లో అన్నదాన కార్యక్రమం - పెంచలపాటి కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహణ





**అనంతపురం, సెప్టెంబర్ 16 సీమ వార్త:** అనంతపురం నగరంలోని స్థానిక 31వ డివిజన్ ఓబుళదేవర నగర్ లో వినాయక చవితి ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వినాయక మండపంలో మూడవ రోజు వేడుకల్లో భాగంగా పెంచలపాటి బ్రహ్మానందరెడ్డి, లక్ష్మి దంపతుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా లాగానే ఈ ఏడాది కూడా వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేస్తున్నామని, స్వామి ఆశీసులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం వైసీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి, ఆలమూరు శ్రీనివాసుల రెడ్డి, ఎద్దుల అమర్నాథ్ రెడ్డి, రియాజ్, మనోజ్, రఫీ, ఓబుళదేవర నగర్ యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ లక్ష్మీ దేవమ్మ మృతి



**ఓబులదేవరచెరువు (సెప్టెంబర్17)సీమవార్త:** ఓడి చెరువు మండలం కొండకమర్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ లక్ష్మిదేవమ్మ(80) గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు..... కొండకమర్ల కు చెందిన ఎద్దుల లక్ష్మీదేవమ్మ 2005(సుమారు) ప్రాంతంలో సర్పంచ్ పదవి లో కొనసాగినట్లు తెలుస్తోంది.అప్పట్లో ఆమె భర్త ఎద్దుల హనుమంత్ రెడ్డి(లేట్) జెడ్పిటిసి సభ్యులుగా సర్పంచ్ గా కొనసాగారు.ఆమె సర్పంచ్ గా కొనసాగినప్పుడు కాంగ్రెస్ పార్టీ తరపున పదవిలో ఉన్నట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది.గత 50 ఏళ్ల నుంచి వీరి కుటుంబం రాజకీయం నేపథ్యంలో కొనసాగారు.మంచికి మారుపేరుగా కొనసాగిన వీరి కుటుంబంగా ప్రస్తుత ప్రజలు చెబుతారు. అయితే ప్రస్తుతం లక్ష్మీ దేవమ్మ మృతి పై స్థానికులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆమె మృతి పట్ల గ్రామ పెద్దలు బావాజీ, కుల్లాయప్ప కుటుంబ సభ్యులు, పలు పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు విచారం వ్యక్తం చేశారు.

## వేంపల్లెలో ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



**వేంపల్లె, సెప్టెంబర్ 16, సీమవార్త :**రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు భాజపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన సత్యకుమార్ యాదవ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు స్క్రీనింగ్ కేంద్రాల ఏర్పాటు, 108 అంబులెన్సుల సంఖ్య పెంపు, వాటికి జీపీఎస్ అనుసంధానం, వైద్య ఆరోగ్య శాఖలో నియామకాలు తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ కౌంటర్లు, ఏబీహెచ్ఏ నమోదు కేంద్రాలను పెంచడం ద్వారా రోగుల నిరీక్షణ సమయాన్ని తగ్గించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల ఏర్పాటులోనూ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు దొంతు సుమన్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీను, వృషభాచలేశ్వర ఆలయ కమిటీ సభ్యుడు సునీల్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌభాగ్య, చరణ్, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, కదిరి డిపో కమిటీ పరిచయం....



**పుట్టపర్తి డెస్క్, కదిరి, సెప్టెంబర్ 10 తెలుగు స్వరం** గత నెల 26వ తేదీన ఎన్జీవో హోంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కదిరి డిపో కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ డి. రమణయ్య, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌చార్జ్ బి. పెద్దన్న, గ్యారేజ్ ఇన్‌చార్జ్ ఎస్. వెంకటప్ప, సెక్యూరిటీ ఇన్‌చార్జ్ రామలింగేశ్వరలను కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి దు దుశ్శాలువలు వేసి పూలమాలలతో సన్మానించారు. సంఘం అధ్యక్షుడు పి. శంకరప్ప మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సెక్రెటరీ పి. సురేంద్ర మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారు జి. రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ డి. లక్ష్మీనారాయణ, వైస్ ప్రెసిడెంట్లు విజయశ్రీ, ఎస్.వి. రత్నం, డి.వి. రమణ, జాయింట్ సెక్రెటరీలు ఎస్. కన్యాకుమారి, లక్ష్మీదేవమ్మ, ఎన్.ఎస్. రావు, గ్యారేజ్ నాయకులు పురుషోత్తం, గంగన్న, మల్లికార్జున, డిపో ట్రెజరర్ హరికుమార్, ప్రచార కార్యదర్శి ఎస్. అనిల్, కమిటీ నాయకులు పి. శివయ్య, రాజకుమార్ తదితరులు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఆదర్శ రైతు గంగాధర్ రెడ్డి సొంత డబ్బుతో... ఊరేగింపుకు డమ్స్ సెట్ బహుకరణ.

....దాత గంగాధర్ రెడ్డిని సన్మానించిన గ్రామస్తులు.



**గోరంట్ల సెప్టెంబర్ 16 సీమ వార్త** గ్రామంలో జరిగే దైవ కార్యక్రమాల ఊరేగింపుకు ఉపయోగపడే విధంగా గ్రామస్తుల కోరిక మేరకు డమ్స్ సెట్ ను కొనుగోలు చేసి గ్రామస్తులకు బహుకరించాడు ఆదర్శ రైతు గంగాధర్ రెడ్డి. మండలంలోని కొండాపురం పంచాయతీ పరిధిలోని రాగిమాకులపల్లి గ్రామంలో వినాయకచవితి సందర్భంగా గ్రామస్థుల కోరిక మేరకు గ్రామానికి చెందిన యం గంగాధరరెడ్డి వినాయక పూజా మండలికి తన సొంత ఖర్చులతో .డ్రమ్స్ . కొని యివ్వడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గంగాధరరెడ్డి ని రమేష్ చెప్తే నేనింతేగాని ఘనంగా సన్మానించారు.

## సజ్జలదిన్నెలో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

గణపతి బప్పా మోరియా నినాదాలతో హోరెత్తిన గ్రామ వీధులు



**తాడిపత్రి సెప్టెంబర్ 16 సీమ వార్త:** తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి గత 3 రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజున గణనాథుడిని ట్రాక్టర్ పై అందంగా అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. యువకులు రంగులు చల్లుకుంటూ, డీజే పాటలకు నృత్యాలు చేస్తూ, గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో మాజీ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని వినాయకుడికి వీడ్కోలు పలికారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా నిమజ్జనం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ధృతి సాయి పుట్టినరోజు సందర్భంగా నూతన భవన నిర్మాణానికి రూ.25 వేల విరాళం



**పులివెందుల సెప్టెంబర్ 16 (సీమ వార్త):**పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల రోడ్డు మార్గంలో నిర్మాణంలో ఉన్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన సముదాయం నిర్మాణానికి వేంపల్లి విశ్రాంత మండల విద్యాశాఖాధికారి రామిరెడ్డి రామమోహన రెడ్డి కుటుంబ సభ్యులు తమ వంతు సహకారాన్ని అందించారు.వేంపల్లికి చెందిన వైద్య దంఎతులు డాక్టర్ హరికిరణ్ రెడ్డి, డాక్టర్ అరుణకుమారి తమ ముద్దుల కుమార్తె ధృతి సాయి ఐదవ పుట్టినరోజు సందర్భంగా రూ.25,000 నగదు విరాళాన్ని సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందజేశారు. పుట్టినరోజు వేడుకలను సామాజిక సేవతో అనుసంధానం చేస్తూ నూతన భవన నిర్మాణానికి సహాయం చేయడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు నిర్మిస్తున్న ఈ భవనం భవిష్యత్తులో ఉచిత విద్యా కార్యక్రమాలు, నేత్రదాన అవగాహన, యువతకు నైపుణ్య శిక్షణలు, సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్నారి ధృతి సాయి పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు అందించిన విరాళం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. వైద్య దంపతులు హరికిరణ్ రెడ్డి, అరుణకుమారి మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని, సేవాసమితి చేపడుతున్న కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు క్రిష్ణారెడ్డి, చాంద్ బాషా తదితరులు పాల్గొని దాతలను అభినందించారు. సేవాసమితి తరపున ధృతి సాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దాత కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సింహ వాహనంపై శ్రీరంగనాథుడు



**పులివెందుల సెప్టెంబర్ 16 (సీమ వార్త):** పులివెందులోని శ్రీరంగనాథ స్వామి వారి నూలు పూజ మరియు పవిత్ర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన బుధవారం శ్రీరంగనాథ స్వామి వారు సింహ వాహనంపై కొలువు తీరారు .శ్రీదేవి ,భూదేవి సమేత అయిన శ్రీ రంగనాథుడు సింహవాహనంపై కొలువుండగా ఆలయ అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ, ఫణి శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం స్వామివారికి యధావిధిగా అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఉదయదారులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని సేవ చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ పలగాని రామ్నాథ్ , మరక నాగేశ్వరరావు, శ్రీరంగనాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు రాయల్ ,ప్రతినిధులు ఆలమూరు రమేష్, మల్లికార్జున, తొలి శాకు సురేష్ , ఆలయ అధికారి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో 21న బీరప్ప స్వాముల మహా ఊరేగింపు

....గుడికట్ల పిన్నపెద్దలు, పూజారులు, కాపుల సమిష్టి నిర్ణయం

గోసే రాధాకృష్ణ చొరవతో ఘన ఏర్పాట్లు.. కరపత్రాల విడుదల

.,...పలు ప్రాంతాల నుంచి బీరప్ప స్వాముల రాక

.... గోసే రాధాకృష్ణ ఆధ్వర్యంలో ధర్మవరంలో కరపత్రాలు పంపిణీ.



**ధర్మవరం సెప్టెంబర్ 16 సీమ వార్త** ధర్మవరం పట్టణంలో శ్రీ బీరప్ప స్వాముల మహా ఊరేగింపునకు రంగం సిద్ధమైంది. ఈనెల 21న సాయంత్రం బీరప్ప స్వాముల ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించాలని గుడికట్ల పిన్నపెద్దలు, పూజారులు, కాపులు తదితరులు కలిసి సమిష్టిగా నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పట్టణ ప్రముఖులు గోసే రాధాకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుని ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పట్టణంలోని గిర్రాజు కాలనీ సమీపంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో గుడికట్ల పిన్నపెద్దలు, పూజారులు, కాపులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోసే రాధాకృష్ణ పూజారులతో కలిసి ఊరేగింపు కరపత్రాలను విడుదల చేశారు. గోసే రాధాకృష్ణ మాట్లాడుతూ బీరప్ప స్వాముల వైభవాన్ని చాటిచెప్పేలా ఈ ఊరేగింపును భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 21న సాయంత్రం గాంధీనగర్‌లోని చౌడమ్మ దేవాలయం నుంచి ఊరేగింపు ప్రారంభమై పీఆర్టీ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజీ సర్కిల్ మీదుగా పోతుకుంట రోడ్డులోని పెట్రోల్ బంకు వరకు కొనసాగుతుందని వివరించారు. ఏడు ప్రాంతాల నుంచి స్వాముల వైభవ ఊరేగింపు......... ఈ మహా ఊరేగింపులో ముష్టూరు కాటమయ్య స్వామి, గంగలకుంట సంగమేశ్వర సంగాలప్ప స్వామి, మరూరు పల్లెల్లప్ప స్వామి, గొట్లూరు తలమర్లప్ప స్వామి, ధర్మవరం ధర్మవరమప్ప స్వామి, ధర్మపురి కుర్లపల్లయ్య స్వామి, మాల్యవంతం మాలకుంటప్ప స్వామి తదితర బీరప్ప స్వాములు పాల్గొననున్నారు.వివిధ ప్రాంతాల నుంచి స్వాములను తీసుకొచ్చి ధర్మవరం పట్టణ ప్రధాన పురవీధుల్లో వైభవంగా ఊరేగించడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గుడికట్ల పిన్నపెద్దలు, పూజారులు, కాపులు, భక్తులు, పట్టణ ప్రజల సమిష్టి భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ బీరప్ప స్వాముల ఆశీస్సులు పొందాలని గోసే రాధాకృష్ణ కోరారు.

## గ్రేట్ వే వినాయకుని లడ్డు... గ్రేట్ "రేట్".

....రూ, 2.15 లక్షలు పలికిన బలమూడి వినాయకుడి లడ్డు.



**గోరంట్ల సెప్టెంబర్ 16 సీమ వార్త.**రెండు లక్షల 15వేల ఒక్కరూపాయి పలికిన బలముడి వినాయకుని లడ్డు పాలసముద్రం గ్రాండ్ విల్లాస్ సమీపంలో వెలిసిన బలముడి వినాయకుని దగ్గర ఉంచిన లడ్డు ను పాలసముద్రం గ్రామానికి చెందిన రామిరెడ్డి గారు దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రేట్ సంస్థల అధినేత మాగులూరి వెంకటేశ్వరరావు పాలసముద్రం మాజీ సర్పంచ్ నరసింహులు జై చంద్రారెడ్డి మనోహర్ గోవింద్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రిటైర్డ్ హెడ్ మాస్టర్ చెన్న కృష్ణారెడ్డి స్కూలు కృష్ణారెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ఓటర్ల సౌకర్యం కోసమే....9 పోలింగ్ బూత్ లు పెంపు.

.... ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం.

.... అభ్యంతరాలు స్వీకరించిన ఎంపీడీవో కమల భాయ్.

**గోరంట్ల సెప్టెంబర్ 16 సీమ వార్త** రాబోవు ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో మండల వ్యాప్తంగా పలు ఎంపీటీసీల పరిధిలో 9 పోలింగ్ బూత్ లు పెరిగినట్లు ఎంపీడీవో కమల భాయ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో కమల భాయ్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్ ల ముసాయిదా జాబితా ప్రచురణ నిర్వహించారు. ఈ నేపథంలో రాజకీయ పార్టీల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. అనంతరం ఎంపీడీవో కమల భాయ్ మాట్లాడుతూ రాబోవు ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో గోరంట్ల మండలంలోని మందలపల్లి, గౌని వారి పల్లి, కొండాపురం, కమ్మవారి పల్లి, గోరంట్ల 3 వ మరియు 6 వ ఎంపీటీసీ పరిధిలో ఒక్కో పోలింగ్ బూత్ లు, బూదిలి, వడిగేపల్లి ఎంపీటీసీల పరిధిలో 9 పోలింగ్ బూత్ లు పెంచినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధు నాయక్, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, వైసిపి కన్వీనర్లు మేదర శంకర, వెంకటేష్, బిజెపి కన్వీనర్ లక్ష్మీనారాయణ, జనసేన కన్వీనర్ సంతోష్ నాతోపాటు హస్తకళ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, నిమ్మల శ్రీధర్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర,నాగే నాయక్, జయరాం, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, గోవిందప్ప, చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు, శ్రీరాములు, గాజుల రమేష్, శ్రీశైలం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## పింఛా లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**టి సుండుపల్లె సెప్టెంబర 16సీమ వార్త** రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని పించ డ్యామ్ దగ్గర వినాయక నిమజ్జన సందర్భంగా ముందు జాగ్రత్తగా డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినదని ఆయన తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వినాయకచవితి చవితి సందర్భంగా రాసాయానాలతో కూడిన రంగులు చళ్ళు కోని మనుషులు కళ్ళకు సమస్యలు వస్తాయని ముందు జాగ్రత్తగా ఈ కార్యక్రమం ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేసాడు. ఈ కార్యక్రమం లో ఏంపిహెచ్ఇఒ వీర నారాయణ సి హెచ్ ఒ లు, ఎ ఎన్ ఏం లు మరియు ఆశాలు పాల్గొన్నారు.

## పర్యావరణ విద్య .... జిల్లా కో ఆర్డినేటర్ గా కావూరి విజయకుమార్.

......మరో 7 మంది క్లస్టర్ ఇంచార్జిలుగా నియామకం



**అనంతపురం సెప్టెంబర్ 16 సీమ వార్త.** "జాతీయ హరిత దళం మరియు పర్యావరణ విద్య"పై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఈనెల 18న ఉపాధ్యాయ భవన్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నారు. కార్యక్రమానికి ప్రత్యేకంగా రావాలని డీఈఓ ఆయుబ్ హుసేన్ ను బుధవారం మర్యాద పూర్వకంగా డీఈఓ కార్యాలయంలో కలసి పుష్ప గుచ్ఛం అందించి ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణ కమిటీ జిల్లా కో ఆర్డినేటర్ కావూరి విజయకుమార్ ,రవికుమార్ లు ప్రత్యేకంగా ఆహ్వానించారు. జిల్లాలోని ప్రతి విద్యా సంస్థలు ,ప్రభుత్వ ,ప్రవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, చెట్ల పెంపకం, పరిశు భ్రత, నీటి సంరక్షణ, ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు పర్చడానికి ప్రత్యేకంగా ఈ చీ+జ ద్వారా చేపట్టనునట్లు జిల్లా కో ఆర్డినేటర్ గా నియామకం అయిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కావూరి విజయకుమార్ ,అనంతపురం రీజియన్ కో ఆర్డినేటర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు వై రవికుమార్ తెలిపారు. జిల్లాలో క్లస్టర్ ఇంచార్జిలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు శైలజ, ప్రేమనాథరెడ్డి ,రోశయ్య, శివరామిరెడ్డి , వెంకట్ లు నియమించినట్లు జాతీయ హరిత సేవ జిల్లా కోఆర్డినేటర్ కావూరి విజయ్ కుమార్ తెలిపారు.జాతీయ హరిత సేవ కార్యక్రమం , పర్యావరణ పరిరక్షణ కోసం ఈ నెల 18న ఉపాధ్యాయ భవన్లో నిర్వహించే అవగాహన సదస్సుకు జిల్లా విద్యాశాఖ అధికారులు, అటవీ శాఖ ,జిల్లా నీటి యాజమాన్య సంరక్షణ అధికారులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షకులు, జిల్లా అధికారులు , ఎన్జీఓ ప్రతినిధులు ,విద్యార్థులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## సత్య కుమార్ జన్మదిన కానుకగా... పేదలకు సేవలు.

.... గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సత్య కుమార్ జన్మదిన వేడుకలు.

.... బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ అధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.

.... పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్.



**గోరంట్ల సెప్టెంబర్ 16 సీమ వార్త** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని గోరంట్ల పట్టణం లో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన మంత్రి సత్య కుమార్ జన్మదిన వేడుకలకు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, డాక్టర్ వినోద్ లు ముఖ్యఅతిదులు గా హాజరయ్యారు. మంత్రి సత్తి కుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా తయారు చేసిన కేకును ఆసుపత్రి ఆవరణలో కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రేడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అజంతుల్లా, ఉత్తమ రెడ్డి, షబ్బీర్, నాగరాజు యాదవ్, మార్కెట్ యాడ్ డైరెక్టర్ రామాంజణమ్మ, కొర్రు ఆంజనేయులు, వెంకటాచలం, శంకర్ రెడ్డి, అశోక్, గుంటి పల్లి చంద్ర, నాగేష్, జయరాం నాయక్, బాలు, ముంతాజమ్మ, లక్ష్మి దేవమ్మ, పార్వతి భాయ్, సాయినాథ్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నరు.

సీమ వార్త తెలుగు దినపత్రిక

# ఓమానవ తప్పిదాలతోనే ప్రకృతి వైపరీత్యాల

## రూరల్ పరిధిలో ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనాలు

**పోలీసుల పర్యవేక్షణలో 26 పంచాయతీల్లో 200 విగ్రహాల నిమజ్జనం పూర్తి**

**నిమజ్జనాలకు సహకరించిన ప్రజలకు పోలీసుల కృతజ్ఞతలు**



తాడిపత్రి సెప్టెంబర్ 16 సీమ వార్త: తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 26 గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన సుమారు 200 వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ముగిసింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టి, సంబంధిత ప్రాంతాల్లో తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ నారాయణ రెడ్డి తెలిపారు. ఒక ఇన్‌స్పెక్టర్, నలుగురు ఎస్‌ఐలు, సుమారు 40 మంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొని నిరంతరం పర్యవేక్షణ చేపట్టారు. నిమజ్జన ఘాట్ల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు, మండప నిర్వాహకులు అందించిన సహకారం అభినందనీయమని, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సీఐ అన్నారు.

## హంద్రీనీవా కాలువలో వినాయకుడిని నిమజ్జనం చేసిన కలెక్టర్

**నీటిలో దిగి మట్టి విగ్రహాన్ని నిమజ్జనం చేసిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష**





**పుట్టపర్తి, సెప్టెంబర్ 16 (సీమవార్త బ్యూరో) :**"విఘ్నేశ్వరుని ఆశీస్సులతో శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి" అని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆకాంక్షించారు. పుట్టపర్తిలోని కలెక్టర్ బంగ్లాలో రెండు రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక చవితి వేడుకలు బుధవారం మూడవరోజు నిమజ్జనోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించారు. అనంతరం హంద్రీనీవా కాలువ వద్దకు విగ్రహాన్ని తరలించి కలెక్టర్ స్వయంగా నీటిలో దిగి మట్టి వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే వినియోగించాలన్న సందేశాన్ని ఇస్తూ నిమజ్జనం చేసి ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తికావాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. జిల్లా ప్రజలకు శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. భక్తులు, అధికారులు గణపతి నామస్మరణతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, కలెక్టర్ కుటుంబ సభ్యులు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి వీడ్కోలు పలికారు.

## సంజీవ్ నగర్ లో ఘనంగా మూడో రోజు వినాయక చవితి వేడుకలు

**ఆటో ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**



**తాడిపత్రి, సెప్టెంబర్ 16 సీమ వార్త:** తాడిపత్రి పట్టణంలోని సంజీవ్ నగర్ రెండవ రోడ్డు, చిల్డ్రన్స్ పార్క్, ప్రాథమిక పాఠశాల వద్ద వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. చిరంజీవి ఫ్యాన్స్ పట్టణ యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ రాయలసీమ ఎలక్షన్ జోన్ కమిటీ మెంబర్ ఆటో ప్రసాద్ ఆధ్వర్యంలో మూడవరోజు ఉత్సవాలు, అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారుమొదటగా వేకువజామునే పురోహితుని చేత ప్రత్యేక పుష్పాలంకరణ, కుంకుమార్చన, మహా మంగళహారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ కాలనీలోని ప్రజలు, భక్తులు తండోపతండాలుగా విచ్చేసి వినాయకుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆటో ప్రసాద్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాల అనంతరం ఏడవ రోజు అనగా ఈనెల 20వ తేదీ ఆదివారం రోజు వినాయక ఉత్సవం జరిగిన చోటే నిమజ్జనం నిర్వహిస్తామని, కాలనీ ప్రజలు, భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దాతల సహకారంతో మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు అన్నదాన వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, చిరంజీవి ఫ్యాన్స్, జనసేన నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓమానవ తప్పిదాలతోనే ప్రకృతి వైపరీత్యాల

**-డాక్టర్ నాగరాజు**



**పులివెందుల, సెప్టెంబర్ 16 (సీమ వార్త):** మానవ తప్పిదాలతోనే ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు. ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాలలో బుధవారం నిర్వహించిన "ఓజోన్ పరిరక్షణ -- ఎల్ నినో ప్రభావం" అవగాహన క్విజ్ పోటీలు విద్యార్థుల నుండి విశేష స్పందన పొందాయి. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం, ప్రకృతి వైపరీత్యాల నివారణ వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల డీన్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న అనేక ప్రకృతి వైపరీత్యాలకు మానవ చర్యలే ప్రధాన కారణంగా మారుతున్నాయని అన్నారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న అడవుల నరికివేత, వాయు కాలుష్యం, పారిశ్రామిక వ్యర్థాల పెరుగుదల, సహజ వనరుల దుర్వినియోగం వంటి కారణాల వల్ల భూమి సమతుల్యత దెబ్బతింటోందని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోవడం అంటే భవిష్యత్తు తరాలను కాపాడుకోవడమేనని పేర్కొన్నారు. ఓజోన్ పొర భూమిపై జీవరాశులకు సహజ రక్షణ కవచంలా పనిచేస్తోందని, సూర్యుని నుండి వచ్చే హానికర అతినీలలోహిత కిరణాల ప్రభావాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవన విధానాలను అలవర్చుకోవడం ద్వారా ఓజోన్ పొర పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ప్రముఖ వ్యాఖ్యాత నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం అత్యధికంగా వ్యవసాయ రంగంపైనే పడుతోందని అన్నారు. దేశానికి వెన్నెముకగా నిలిచే రైతన్నలు ప్రస్తుతం ఎల్ నినో వంటి వాతావరణ పరిస్థితుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అసమాన వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు, కరువు పరిస్థితులు, పంటల దిగుబడుల తగ్గుదల వంటి సమస్యలు రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయని చెప్పారు. ప్రకృతి మార్పులను అర్థం చేసుకొని శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా నష్టాలను కొంత మేర తగ్గించుకోవచ్చని సూచించారు. క్విజ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఓజోన్ పొర, గ్లోబల్ వార్మింగ్, ఎల్ నినో, లా నినా, వాతావరణ మార్పులు, వరదలు, భూకంపాలు, పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణ వంటి అంశాలపై తమ జ్ఞానాన్ని ప్రదర్శించారు. విద్యార్థులలో కనిపించిన అవగాహన, ఆసక్తి నిర్వాహకులను ఆకట్టుకుంది. పోటీల అనంతరం విజేతలకు అతిథులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా యువతలో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు పర్యావరణం, ఆరోగ్యం, సామాజిక సేవ, వాతావరణ మార్పులు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,- ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ సదరున్నీసా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యశ్వంత్ విద్యార్థులు, సేవాసమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

## పుట్టపర్తి పట్టణంలోని గోకులంలో గణేష్ లడ్డూ వేలం రూ.82 వేలు

**లడ్డూను దక్కించుకున్న భక్తురాలు కవితారెడ్డి**

**ఘనంగా సన్మానించిన బాల గణేష్ కమిటీ**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 16 (సీమవార్త బ్యూరో) :**"గణనాథుడి లడ్డూను దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను" అని లడ్డూ వేలం విజేత కవితానారపరెడ్డి తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని గోకులంలో బాల గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో భాగంగా బుధవారం వినాయక లడ్డూ వేలం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా లడ్డూ వేలం నిర్వహిస్తున్నామని, గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది అత్యధికంగా రూ.82 వేల ధర పలకడం విశేషమని తెలిపారు. వేలం పాటలో స్థానిక భక్తులు, ప్రజలు ఆసక్తిగా పాల్గొనగా కవితారెడ్డి రూ.82 వేలతో గణేష్ లడ్డూను దక్కించుకున్నారని పేర్కొన్నారు. అనంతరం కవితారెడ్డిని బాల గణేష్ కమిటీ సభ్యులు పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. కార్యక్రమంలో బాల గణేష్ కమిటీ సభ్యులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## బుక్కపట్నం చెరువుకు తరలిన శ్రీ సత్యసాయి విద్యాసంస్థల వినాయక విగ్రహాలు

**భజనలు, కోలాటాల నడుమ సాగిన గణపతుల భవ్య ఊరేగింపు**

**నిమజ్జనంలో పాల్గొన్న వందలాది మంది విద్యార్థులు, సిబ్బంది**






**పుట్టపర్తి, సెప్టెంబర్ 16 (సీమవార్త బ్యూరో) :** పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా జరిగింది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సత్యసాయి విమానాశ్రయం, సీనియర్, జూనియర్ వసతి గృహాలు, ఈశ్వరమ్మ ఉన్నత పాఠశాల, ఇండోర్, హిల్ వ్యూ స్టేడియంలు, ఉన్నత పాఠశాల, చైతన్యజ్యోతి మ్యూజియం, ప్రాథమిక పాఠశాల, పాత మ్యూజియం, ప్రశాంతి నిలయం తదితర 13 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకులను ఉదయం ప్రశాంతి నిలయానికి తీసుకువచ్చారు. అక్కడ శ్రీ సత్యసాయి మహాసమాధి వద్ద విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం వివిధ ఆకృతుల్లో అలంకరించిన గణనాథులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో బుక్కపట్నం చెరువుకు బయలుదేరదీశారు. ప్రశాంతి నిలయం నుంచి బుక్కపట్నం వరకు భజనలు, కోలాటాలు, వినాయక నామస్మరణతో విద్యార్థులు ఉత్సాహంగా ఊరేగింపుగా తరలివెళ్లారు. దారిపొడవునా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చివరకు సంప్రదాయబద్ధంగా చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేయడంతో మూడు రోజులుగా సాగిన వినాయక చవితి వేడుకలు ఘనంగా ముగిశాయి.

## వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్.ఐ.




**సోమందేపల్లి సెప్టెంబర్ 16 సీమ వార్త** రేపు ఉదయం సోమందేపల్లి చెరువులో నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు మరియు యువత అత్యంత జాగ్రత్తగా నిర్వహించుకోవాలని సోమందేపల్లి పోలీసుల తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల వినాయక నిమజ్జన సమయంలో నీటిలో మునిగి పలువురు బాలురు ప్రాణాలు కోల్పోయినవిషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. నిమజ్జనం సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు పోలీసులు సూచించిన నిమజ్జన ప్రదేశంలో మాత్రమే విగ్రహాలను నిమజ్జనం చేయాలి. చెరువులోకి ఎవరూ దిగకూడదు. ముఖ్యంగా పిల్లలు, ఈత రాని వ్యక్తులు నీటి దగ్గరకు వెళ్లకుండా చూడాలి. నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన క్రేన్ మరియు పోలీసుల సూచనల మేరకే విగ్రహాలను నీటిలోకి దించాలి. విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో విగ్రహం వెంట నీటిలోకి వెళ్లడం, ఈత కొట్టడం, సాహసాలు చేయడం పూర్తిగా నివారించాలి. చిన్న పిల్లలను నిమజ్జన ప్రదేశానికి తీసుకువచ్చిన తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనడం, నీటిలోకి దిగడం లేదా వాహనాలు నడపడం చేయరాదని తెలిపారు. నిమజ్జన ప్రదేశం వద్ద తోపులాట, అత్యుత్సాహం, ప్రమాదకరమైన సెల్ఫీలు తీసుకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని నిమజ్జన ప్రదేశంలో ఏర్పాటు చేసిన బారికేడ్లు, పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని నిమజ్జన కార్యక్రమానికి వచ్చే వారుసాధ్యమైనంత త్వరగా కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని తిరిగి వెళ్లేలా సహకరించాలన్నారు. రోడ్డు మరియు విద్యుత్ భద్రత నిమజ్జన ప్రదేశానికి వెళ్లే మార్గంలో ఉన్న రోడ్డు గతుకులను సరిచేయడం, అవసరమైన చోట మట్టి వేసి రహదారిని సుగమం చేయడం, అలాగే నిమజ్జన ప్రదేశం మరియు రహదారి పరిసరాల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయడం కోసం సంబంధిత అధికారులను పోలీసు శాఖ తరపున కోరడం జరిగింది. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసు, రెవెన్యూ, పంచాయతీ, విద్యుత్ శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకున్నట్లే నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సురక్షితంగా పూర్తి చేసుకుందాం. "భక్తి ఉండాలి... అత్యుత్సాహం వద్దు"వినాయక నిమజ్జనం జరపాలని ప్రాణాలను పణంగా పెట్టకూడదు."ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి, సురక్షితమైన నిమజ్జన కార్యక్రమానికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

## వినాయక వేడుకలు ఐక్యతకు ప్రతీక - కొనుదుల రమేష్ రెడ్డి



**తాడిపత్రి, సెప్టెంబర్ 16 సీమ వార్త :** తాడిపత్రి పట్టణంలో వినాయక చవితి సందర్భంగా వివిధ వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. వినాయక చవితి వేడుకలు ప్రజల్లో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని, ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# రివెంజ్ పాలిటిక్స్... మా నైజం కాదు..!!





**పెనుకొండ,సెప్టెంబర్, 16 సీమ వార్త.**

పెనుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర చేనేత మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి, పెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి సవితమ్మ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 26 నెలల కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. పెనుకొండ మున్సిపాలిటీ లో 17, 18వ వార్డుల్లో మంత్రి సవితమ్మ పర్యటించారు. ఈ సందర్భంగా 35 సంవత్సరాలుగా ఉన్న డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయడంతో స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలో సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించడంతో స్థానికులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం అంబేద్కర్ సర్కిల్‌లో సొంత నిధులతో ఏర్పాటు చేసిన నూతన బస్ షెల్టర్‌ను మంత్రి పరిశీలించారు. బస్ షెల్టర్‌ను ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం జూనియర్ కళాశాల మైదానాన్ని మంత్రి పరిశీలించారు. కాలేజీ గ్రౌండ్‌లో ఉన్న సమస్యలు, అభివృద్ధి చేయాల్సిన అంశాలపై అధికారులతో చర్చించారు. విద్యార్థులు, యువతతో పాటు ప్రజలకు ఉపయోగపడేలా మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన 1,200 కుటుంబాలకు ఇంటి పొజిషన్ పత్రాలు అందించేందుకు చర్యలు చేపట్టామని, స్థలం ఉన్న అర్హులైన కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ఇప్పటికే ?20 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే ఆయా నిధులతో అభివృద్ధి పనులను చేపడతామని మంత్రి సవితమ్మ తెలిపారు. పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. "కేసులు పెట్టడం మా నైజం కాదు.. కక్ష సాధింపు రాజకీయాలు చేయడం మా విధానం కాదు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో వైసీపీ నాయకులు, అప్పటి మంత్రులు తమ సొంత కార్యకర్తలపైనా కేసులు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. మేము మాత్రం కక్ష సాధింపు రాజకీయాలకు దూరంగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తున్నాం" అని మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీల్లో 90 శాతం హామీలను అమలు చేశామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. మేము చేసిన అభివృద్ధి పనులను ప్రజల ముందుంచి, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను అడుగుతాం. ప్రజల కోసం చేసిన పనులే మా బలం. ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం అని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. నియోజకవర్గంలో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సస్యశ్యామలం దిశగా అనంత..!!

**......జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉమ్మడిగా కృషి చేయాలి.**

**.....కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో సజావుగా అమలు చేయాలిలి**

**..... అనంత పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ.**

**.....జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి.**

**....పాల్గొన్న ...జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా చైర్ పర్సన్ గిరిజమ్మ.**

**అనంతపురం, సెప్టెంబర్ 16 సీమ వార్త.** జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉమ్మడిగా కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో సక్రమంగా, మరింత బాగా అమలు చేయాలని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలోని డిపిఆర్సీ సమావేశ మందిరంలో దిశా (జిల్లా అభివృద్ధి సమన్వయ ఒ పర్యవేక్షణ కమిటీ) సమావేశాన్ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, ఆయా శాఖల జిల్లా అధికారులు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు మరియు జిల్లా అధికారులు కలసికట్టుగా ముందుకు సాగాలన్నారు. జిల్లాలోని ప్రధాన సమస్యలను గుర్తించి, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అధికారుల బాధ్యతను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా జిల్లాను 'సస్యశ్యామలం' చేయడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి మూడు నెలలకొకసారి దిశా సమావేశం ఏర్పాటు చేయనున్నామన్నారు. దాదాపు 108 కేంద్ర ప్రయోజిత పథకాలు అమలులో ఉన్నాయని, జిల్లా ప్రయోజనాల కోసం నిధుల విడుదలకు కేంద్ర స్థాయిలో బలంగా స్వరం వినిపిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి ని నేరుగా కోరిన మీదట 'జలజీవన్ మిషన్' ద్వారా జిల్లాకు అవసరమైన నిధుల మంజూరు ప్రక్రియ వేగవంతమైందన్నారు. రాయలసీమ వెనుకబడిన జిల్లాల అభివృద్ధి ఫండ్ కింద గతంలో నిలిచిపోయిన నిధులను, పార్లమెంట్ లో ప్రశ్నించడం ద్వారా తిరిగి ప్రతి సంవత్సరం ?50 కోట్లు చొప్పున జిల్లా అభివృద్ధికి వచ్చేలా కృషి చేయడం జరిగిందన్నారు. నిధుల వినియోగం, పథకాల పురోగతిపై అధికారులు సరైన వివరాలు మరియు సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరిన్ని నిధులు తీసుకురావడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఐక్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఎంపీ నిధులకు సంబంధించి 12.54 కోట్ల రూపాయలు 154 పనులకు మంజూరు కాగా, అందులో 6.31 కోట్ల రూపాయలకు సంబంధించి పనులను గుర్తించాలన్నారు. ఎంపీ నిధుల కింద ఎక్కువ నిధులు జిల్లాకు తీసుకురావడం జరిగిందని, పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు చేపట్టాలన్నారు.



జిజిహెచ్ లో విశ్రాంతి భవనంలో అవసరమైన సదుపాయాలు కల్పించి దానిని త్వరగా ప్రారంభించాలన్నారు. ప్రజలకు అవసరమైన అత్యాసర పనులను వేగంగా చేపట్టాలని, త్రాగునీటికీ అవసరమైన నిధులు కేటాయిస్తామని, ఎక్కడైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. జల్ జీవన్ మిషన్ పనులను తొందరగా చేయించాలని, 136 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఖర్చు చేయగా, ఆన్లైన్లో మాత్రం 7.68 కోట్లు ఖర్చు చేసినట్లు వస్తోందని, పూర్తయిన పనులకు బిల్లులు అప్లోడ్ పెండింగ్ ఉంచరాదన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందించాలన్నారు. అనంతపురం నగరంలోని ట్రెల్లిస్ స్కూల్ ఘటనలో చిన్నారి తల్లిదండ్రులను బెదిరిస్తున్నారని చెబుతున్నారని, ట్రెల్లిస్ పాఠశాల లైసెన్స్ ని రద్దు చేయించాలని, త్రీ మెన్ కమిటీ నివేదిక వచ్చాక తగిన చర్యలు తీసుకోవాలని డిఈఓని ఆదేశించారు. ఓఎన్జిసి వారు ఐదువేల యూనిఫార్మ్స్ ఇవ్వడం జరిగిందని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్స్ లలో యూనిఫాం అందించేందుకు విద్యార్థులను గుర్తించాలన్నారు. మధ్యాహ్న భోజనంపై ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయిలో డీఈవో పర్యటించాలని, స్పెషల్ డ్రైవ్ చేయాలని, సోమవారం నుంచి శుక్రవారం వరకు పాఠశాలల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. ఆయా పాఠశాలల్లో అవసరమైతే ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటుకు ఎంపీ నిధులను కేటాయిస్తామన్నారు. పాఠశాలల్లో బాలికలకు సమాజంలో పరిస్థితి ఎలా ఉంది, భవిష్యత్తుపై భయాలు తొలగించేలా, వారిలో ధైర్యం నింపేలా మోటివేట్ చేయాలన్నారు. అర్హత కలిగిన వారికి పెన్షన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ఎల్.నినో పరిస్థితులలో వరి, మిరప సాగు చేయొద్దని రైతులకు తెలియజేశామని అధికారులు తెలపగా, వచ్చే జూన్ వరకు వర్షాలు వచ్చే పరిస్థితి లేదని, మొదట త్రాగునీటికి, తర్వాత పశుగ్రాసం సాగు కోసం నీటిని అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఎల్.నినో వేళ ఉద్యాన మొక్కలను సంరక్షించుకోవాలని, నీటి సమస్య వల్ల మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉందని, వాటికి నీరు ఇచ్చేలా చూడాలన్నారు. జాతీయ రహదారి కింద రుద్రంపేట జంక్షన్ లో వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఇబ్బంది పడడం జరుగుతుందని, అక్కడ రహదారిని విస్తరించాలన్నారు. కల్లూరు ఆర్ఓబిలో ఎప్పుడు నీరు నిల్వ ఉంటుందని, రైల్వే బ్రిడ్జి కిందకు నీరు వెళ్లకుండా డైవర్ట్ చేయాలన్నారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రోటోకాల్ పాటించాలన్నారు. ఆయా శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రస్తుత ఎల్.నినో పరిస్థితుల్లో త్రాగునీటికి నిధులను కేటాయించాలని, కమ్యూనిటీ భవనాలకు కూడా ఎంపీ నిధులను కేటాయించాలన్నారు. జిల్లా పరిషత్ నుంచి త్రాగునీటికి నిధులు కేటాయిస్తున్నామని, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపాలిటీల నుంచి యూజర్ చార్జెస్ రావడంలేదని, అవి వచ్చేలా చూడాలన్నారు. పాఠశాలలు, గురుకులాల్లో చిన్నారులకు భద్రత కరువైందని, బాలికలను ఇబ్బంది పెడుతున్న వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. పిల్లల ఆరోగ్యం, భద్రత, రక్షణ చాలా ముఖ్యమైనదని, ట్రెల్లిస్ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కంబదూరు, నార్పల, తదితర ప్రాంతాల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అమలు చేయడం లేదని, డిఈఓ క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ప్రస్తుతం టీనేజీ ప్రెగ్నెన్సీలు ఎక్కువ అవుతున్నాయని, వాటిని అరికట్టాలన్నారు. కొన్ని పాఠశాలల్లో పైకప్పు పెచ్చులు ఊడుతున్నాయని, వాటికి మరమ్మతులు చేయించాలన్నారు. పెన్షన్స్ కోసం దరఖాస్తు చేయడానికి సచివాలయానికి వెళ్తే అక్కడ సిస్టమ్స్ పనిచేయడం లేదని, వాటిని సరిచేయాలన్నారు. మహిళలకు బ్యాంకు లింకేజీ, రుణాల మంజూరులో సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా పరిషత్ కి 16వ ఫైనాన్స్ నిధులు రావడం లేదని, వచ్చేలా చూడాలన్నారు. ఎల్.నినో పరిస్థితులతో నష్టపోయిన వ్యవసాయ, ఉద్యాన రైతులకు సహాయం చేయాలన్నారు. ఎల్.నినో పరిస్థితిలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ దిశా సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఆయా నియోజకవర్గాల్లో పూర్తయిన పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్.నినో పరిస్థితుల నేపథ్యంలో ఉద్యాన పంటల మొక్కలను బతికించాలని ఇందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏపీఎంఐపి నుంచి నాన్ సబ్సిడీ కనెక్షన్స్ లక్ష్యం మేరకు చేపట్టాలన్నారు. మహాప్రస్థానం వాహనం కోసం డ్రైవర్ నియామకానికి అవసరమైన ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఆయా పాఠశాలల్లో అవసరమైన చోట అదనంగా గదులను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. అందరు హెచ్వోడీలు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు చేపట్టాలని, ఇందులో క్షేత్రస్థాయిలో సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ బాలాజీ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్బరాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, డిఆర్డీఏ పిడి శైలజ, మైన్స్ డిడి ఆదినారాయణ,

## ఆహారపు అలవాట్లు మారితేనే ఆరోగ్యం.

**....సోమందేపల్లి ప్రాజెక్టు పరిధిలో ఘనంగా 9వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం.**

**..... ముఖ్య అతిథిగా హాజరైన పిడి శ్రీమతి డాక్టర్ ప్రమీల.**





**సోమందేపల్లి: సెప్టెంబర్ 16 సీమ వార్త.** సమాజంలో పోషకాహారంపై అవగాహన పెంపొందించి, ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించేలా ప్రోత్సహించాలనే లక్ష్యంతో 9వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని సోమందేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సోమందేపల్లి సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మి గారి అధ్యక్షతన నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రమీల , సోమందేపల్లి మండల తహసీల్దార్ శ్రీ మారుతి , ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ , ఏపీఎం , పీహెచ్ఎన్ శ్రీమతి పార్వతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి ప్రమీల మాట్లాడుతూ పోషకాహారం ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి పునాది అని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు మరియు మహిళలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. శరీర ఎదుగుదలకు, కండరాల నిర్మాణానికి, కణజాలాల అభివృద్ధికి మరియు శరీరంలో దెబ్బతిన్న కణజాలాల పునరుద్ధరణకు ప్రోటీన్ ఎంతో ముఖ్యమైన పోషక పదార్థమని పీడీ గారు వివరించారు. పిల్లల శారీరక ఎదుగుదలతో పాటు మెదడు అభివృద్ధికి కూడా తగిన పోషకాహారం అవసరమని తెలిపారు. పప్పులు, కందులు, పెసలు, శనగలు, మినుములు, సోయా వంటి పప్పుధాన్యాలు, పాలు మరియు పాల పదార్థాలు, వేరుశెనగ, బాదం, ఇతర గింజలు వంటి స్థానికంగా లభించే ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో తగిన మోతాదులో చేర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా కేవలం ఒకే రకమైన ఆహారంపై ఆధారపడకుండా బియ్యం లేదా చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, వివిధ రకాల కూరగాయలు, పండ్లు, పాలు మరియు ఇతర పోషక పదార్థాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు తమ ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం తీసుకోవాలని, బాలింతలు తగినంత పోషకాహారం తీసుకుంటూ శిశువుకు తల్లిపాలు అందించాలని సూచించారు. చిన్నారులకు వయస్సుకు తగిన విధంగా వివిధ రకాల పోషకాహారాన్ని అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. పిల్లలకు అధికంగా ప్యాకేజ్డ్ ఫుడ్, జంక్ ఫుడ్, అధిక ఉప్పు, చక్కెర కలిగిన ఆహార పదార్థాలు ఇవ్వకుండా ఇంట్లోనే తయారు చేసే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అలవాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు వివిధ రకాల పోషకాహార వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. స్థానికంగా సులభంగా లభించే పదార్థాలతో తక్కువ ఖర్చుతో తయారు చేయగలిగే పోషకాహార వంటకాలను ప్రదర్శించి, వాటిలో ఉండే పోషక విలువలను మహిళలకు వివరించారు. ప్రతి కుటుంబం తమ రోజువారీ ఆహారంలో వైవిధ్యాన్ని పాటించి, "సమతుల్య ఆహారం -- సంపూర్ణ ఆరోగ్యం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో సోమందేపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్లు శుభారాణి, నాగరాణి, లలితమ్మ, మంజుల, సోమందేపల్లి మరియు పరిగి మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడీ సహాయకులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## "లోకల్" ల్లో ఉనికి కై ....ఓట్ల కోసం "పాట్లు"..!!

**రాప్తాడు సెప్టెంబర్ 16 సీమ వార్త.**

స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డితో పాటు వైసిపి నాయకులు దీక్షల పేరుతో డ్రామాలకు తెరలేపారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శించారు. రాప్తాడు మండలం, హార్మోని సిటీ సమీపంలో 3కోట్ల నిధులతో నిర్మించిన, 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. స్థానిక ప్రజలు, టిడిపి నాయకులు ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి సబ్ స్టేషన్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక...తోపుదుర్తి, గొరిదిండ్ల, ముత్తవకుంట్ల విద్యుత్ సబ్ స్టేషన్లను నిర్మించి ప్రారంభించామన్నారు. రాప్తాడు విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం వల్ల స్థానికంగా విద్యుత్ సమస్యలు ఉండవని అన్నారు. త్వరలో బండమీదపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తామన్నారు. ఆలమూరు, వేపకుంట విద్యుత్ సబ్ స్టేషన్ లు మంజూరవుతున్నాయని.. ప్యాదిండి, న్యామద్దల, దాదులూరు, కొండపల్లి, సోమలదొడ్డి, మన్నీలలో విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరం ఉందన్నారు. రైతులకు నిరంతర విద్యుత్ లభించడం వలన పంటల సాగుకు ఎలాంటి అవాంతరాలు ఉండవన్నారు. ఇప్పటివరకు రైతులకు సుమారు 11వందల ట్రాన్స్ ఫార్మర్లతో పాటు కండక్టర్ కేబుల్ అందజేశామని, మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో పాటు అధికారులు ఎప్పుడు ఏమి అడిగినా వెంటనే స్పందిస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా సోలార్ ఏర్పాటు చేసుకోవడం వల్ల విద్యుత్ ఆదా చేసుకోవచ్చన్నారు. ఎల్-నినో ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో పాటు, ప్రస్తుతం రాప్తాడు నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా నీటి సమస్య ఉందని అయితే గ్రామాల్లో ఎక్కడ తాగునీటికీ ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక తీసుకొని నీటికి విద్యుత్ కి సమస్య లేకుండా చేస్తున్నారన్నారు. అయితే అధికారంలో ఉండగా ఏమీ చేయని కొందరు నాయకులు ఇప్పుడు జల దీక్షల పేరుతో నాటకాలు ఆడుతున్నారంటూ విమర్శలు చేశారు. ప్రకాష్ రెడ్డి గత ఐదేళ్లలో పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే పనులు పూర్తి చేసి ఉండి ఉంటే ఈరోజు ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. అధికారంలో ఉండగా కనీసం సొంత గ్రామానికి రోడ్డు, విద్యుత్ సబ్ స్టేషన్ తెచ్చుకోలేని వ్యక్తి ఈరోజు మాపై విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఎక్కడ తాగునీటి సమస్యకు ఇబ్బంది లేదన్నారు. హంద్రీ-నీవాతో పాటు పీఏబీఆర్ ద్వారా వీలైనంత చెరువులకు నీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎవరు నీటి విషయంలో, ప్రజలకు మంచి చేసే విషయంలో బాగా పనిచేస్తున్నారో ఆ పార్టీ నాయకులు కూడా ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ప్రజలు అలాంటి వారిని గుర్తించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు.